జన రాజకీయం కోసం ...

₹ 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి - 5 సంచిక - 12 పక్షపత్రిక జూన్ 16-30, 2014




## సగర్వ భారత్

## పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగం



వరంగల్ జిల్లాలో ఓరుగల్లు ఏకశిలానగరం





అదిలాబాద్ జిల్లాలో కుంటాల నీటిజలపాతం

జన రాజకీయం కోసం...

# లోక్‌సత్తా టైమ్స్

పక్షపత్రిక జూన్ 16-30 2014

సంపుటి - 5 సంచిక - 12

## లోపలి పేజీల్లో...

కేంద్రప్రభుత్వ లక్ష్యం సగర్వ భారత్ .......... 5
నైపుణ్యాల భారత్‌ను ఆవిష్కరిద్దాం : ప్రధాని పిలుపు..... 10
వనరుల సద్వినియోగంతోనే ఆర్థికాభివృద్ధి ............ 13
పెట్టుబడుల్ని ప్రోత్సహిస్తే ఉద్యోగాలు అవే వస్తాయ్. 16
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు................. 17
చంద్రబాబు మంత్రిమండలి విశేషాలు ..................... 19
తెలంగాణ రాష్ట్రంలో అవినీతిరహిత పారదర్శక పాలన.................... 21
ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక కేటగిరి హోదా కల్పించడాన్ని స్వాగతిస్తున్నాం : జేపీ .......... 23
నిర్మాణాత్మక ప్రతిపక్షంగా లోక్‌సత్తా పార్టీ.............. 24
2014 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల విశ్లేషణ అభిప్రాయ సేకరణ.................... 26
లోక్‌సత్తా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం విధివిధానాలు.................... 31
లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అంశాలు- చర్యలు.................... 33
రాష్ట్ర, జిల్లా పార్టీ వర్కింగ్ కమిటీలకు మార్గదర్శకాలు.... 34

## సంపాదక వర్గం

డా॥ జయప్రకాష్ నారాయణ్
ప్రధాన సంపాదకులు

డి.వి.వి.యస్. వర్మ
సంపాదకులు

సంపాదక వర్గం
పి. రవిమారుత్
బండారు రామ్మోహన్‌రావు
ఓంకార్
డా॥ ఆలూరి విజయలక్ష్మి
కె.వి. కుటుంబరావు

బుక్ & కవర్ డిజైన్ : సునీత ఆరిమిల్లి
ఫోటోలు : ఎన్. సంజీవ్ కుమార్

# ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే...

## సంపాదకీయం

కేంద్రప్రభుత్వం ప్రతిరోజూ ఆర్థిక క్రమశిక్షణ గురించి మాట్లాడుతున్నది. దీనికి అనుగుణంగా కేంద్రమంత్రిత్వ శాఖల్ని కుదించింది. ప్రభుత్వ పథకాల దుబారా అరికట్టే చర్యలు ప్రారంభించింది. కఠిన నిర్ణయాలు అవసరం అంటూ దేశ ప్రజల్ని మానసికంగా సిద్ధం చేస్తున్నది.

మరోపక్క కొత్తగా ఏర్పడిన రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయల పథకాలను, రుణమాఫీలను, ఉచితాలను ప్రకటించుకుంటూ పోతున్నాయి. ఈ ప్రభుత్వాలకి ఆర్థిక క్రమశిక్షణ మీద ధ్యాసగాని, పేదరికాన్ని నిర్మూలించే శాశ్వత మార్గాలు గాని, అభివృద్ధికి, పెట్టుబడుల ఆకర్షణకు తగిన ప్రణాళికలు గాని లేనట్టు స్పష్టం అవుతున్నది.

రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యాల్సిన అవసరం ఎంతో వుంది. దానికి ఏటా ప్రభుత్వాలు పదుల వేల కోట్లు ఖర్చు చెయ్యాల్సిన అవసరం వుంది. రుణమాఫీలు తాత్కాలిక ఉపశమనం తప్ప వ్యవసాయ సమస్యలకు శ్వాశత పరిష్కారం కాదు. పైగా 70, 80 శాతం కౌలుదారులే వ్యవసాయం చేస్తున్న రాష్ట్రాలలో రుణమాఫీ ఆశించిన ప్రయోజనాన్ని అసలే సాధించలేదు. ఈ సొమ్మును అగ్రిక్లినిక్‌ల కోసం, మార్కెట్ల ఆధునీకరణ కోసం, గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీల కోసం, అంతర్జాతీయ విపణితో అనుసంధానం కోసం వెచ్చిస్తే వ్యవసాయం లాభసాటి అవుతుంది.

అలాగే డ్వాక్రామహిళలు, కేవలం అప్పు సంఘాలుగానే ప్రభుత్వాలు చూస్తున్నాయి. రుణమాఫీకి బదులు వారికి నైపుణ్యాలు ఇచ్చి, ఉత్పత్తిదారులుగా సేవలు అందించగల వారుగా చెయ్యడం, మార్కెట్‌తో అనుసంధానానికి తగిన ఏర్పాట్లు వల్ల మహిళా సాధికారత సాధ్యం అవుతుంది.

నిరుద్యోగ భృతితో యువతకు ఎర పెట్టడానికి బదులు పెట్టుబడుల ఆకర్షణకి అవసరమైన విద్యుత్, రవాణా సౌకర్యాల మీద వెచ్చిస్తే ఫలితాలు వేరుగా వుంటాయి. యువతకు ఉద్యోగాలు వెతుక్కుంటూ వస్తాయి.

పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న మద్యం పాలసీని మారిస్తే వారి జీవితాలలో వెలుగు ప్రసరిస్తుంది. ప్రజలు నివసించే చోట మెరుగైన వసతులు, సేవలు అందించడానికి స్థానిక ప్రభుత్వాల సాధికారత మీద దృష్టిపెడితే జనజీవనం మారుతుంది.

అన్నింటికీ మించి మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్య సేవలు అందించడానికి విద్యారంగాన్ని, వైద్యరంగాన్ని సమూలంగా సంస్కరించాలి.

ఇవన్నీ జరగాలంటే ఆర్థిక క్రమశిక్షణ పాటించడంతోపాటు అవినీతిరహిత పాలన అందించాలి.

సుపరిపాలన కోసం అవినీతిపరుల భరతం పట్టే కొత్త లోకాయుక్త చట్టం, సేవలు అందించే పౌర సేవల హక్కు చట్టం తేవాలి. సమాచార హక్కు చట్టాన్ని అమలు చెయ్యాలి.

ఇలాంటి చిత్తశుద్ధిని ప్రదర్శించకపోతే ఆర్థిక సంక్షోభమే మిగులుతుంది.






# కార్టూన్ కార్నర్

## రచనలు పంపండి

‘లోక్‌సత్తా టైమ్స్’ పత్రికలో ప్రచురణ కోసం వ్యాసాలు, గేయాలు, కార్టూన్‌లు, ఉత్తరాలు ఈ కింది చిరునామాకు పంపండి.

**ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,**

*8-2-674బి/2/9, ప్లాట్ నం : 93*
*హ్యాపీ వ్యాలి, రోడ్ నం. 13ఎ,*
*బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034*

**ఫోన్ నంబర్లు :**
***040- 23311817, 23311819, 23311820, 23312829***

**ఫ్యాక్స్ : *040-23310612***

accountsdept@loksatta.org
loksattatimeslsp@gmail.com

## చందా వివరాలు

జన రాజకీయ వాణి ‘లోక్‌సత్తా టైమ్స్’ పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. సంప్రదించవలసిన ఫోన్ నం: **040-23311817**

విడి ప్రతి : రు. 10 ,
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500

చందా రుసుమును “లోక్‌సత్తా టైమ్స్” ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ-మెయిల్ చెయ్యవచ్చు.

## లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్, | మల్టీకలర్ |
|---|---|---|
| సగం పేజీ | ₹ 2,500 | |
| పూర్తి పేజీ | ₹ 5,000 | ₹ 10,000 |
| సెంటర్ స్ప్రెడ్ | ₹ 10,000 | ₹ 20,000 |
| బ్యాక్‌పేజి | - | ₹ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | ₹ 15,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.

# కేంద్ర ప్రభుత్వ లక్ష్యం సగర్వ భారత్

## పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ప్రసంగం

- ▲ యువతకు పెద్దఎత్తున విద్య, ఉపాధి
- ▲ పాలనలో పారదర్శకత
- ▲ బహిరంగ ప్రదేశాల్లో వైఫై జోన్లు
- ▲ గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యానికి బ్రాడ్‌బ్యాండ్ హైవే
- ▲ విస్తరణ ప్రతి చేనుకూ నీరు
- ▲ జాతీయ ఆరోగ్య హామీ
- ▲ హైస్పీడ్ రైళ్లు
- ▲ 100 ప్రపంచస్థాయి నగరాలు
- ▲ సమాఖ్య స్ఫూర్తికి పెద్దపీట
- ▲ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రజాస్వామ్య మందిరం పార్లమెంట్ సాక్షిగా ప్రధాని నరేంద్రమోడీ స్వప్న భారతావని ఆవిష్కృతమయింది. తేజోమయమై సాక్షాత్కరించింది. ఉజ్జ్వల భవిత కళ్లెదుట కనిపించింది. మోడీ ప్రభుత్వం రాబోయే ఐదేళ్ల కాలంలో తన ప్రాధమ్యాలేమిటో వివరించింది. రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు. దాదాపు 55 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో ఆయన.. ప్రభుత్వ లక్ష్యాలను సవివరంగా తెలియజేశారు.

పేదరికాన్ని నిర్మూలించడం, మతహింసను అరికట్టడం, అవినీతిని అంతమొందించడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంతో పాటు ఆర్థికవ్యవస్థను పరుగులు పెట్టించడం ద్వారా అటు వృద్ధి, ఇటు యువతకు ఉపాధి సమృద్ధిని కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగంలో రాష్ట్రపతి వివరించారు. మౌలిక వసతుల రంగంలో అభివృద్ధిని వేగిరం చేస్తుందని వెల్లడించారు. పెట్టుబడులను ఆకర్షించే విధానాలను



రూపొందిస్తుందని, అదే సమయంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. సహజవనరులను కేటాయించే విషయంలో జాగ్రత్తలు పాటిస్తుందని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ–అభివృద్ధి మధ్య సమతౌల్యం పాటించనున్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగం ఆయన మాటల్లోనే..

16వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల తర్వాత పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఓటర్ల ఆశలు, ఆకాంక్షలు, కలలకు మీరు ప్రతినిధులు. ఇవి.. ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్న ఎన్నికలు. మన ప్రజాస్వామ్య రాజకీయాల పరిణామక్రమంలో ఇదో కీలకమైలురాయి. ప్రజలు ప్రాంత, కుల, మత హద్దులను చెరిపేస్తూ.. ఏకరూపతను ప్రదర్శించి, అభివృద్ధికి ఓటు వేశారు. స్థిరత్వం, నిజాయితీ, అభివృద్ధితోపాటు అవినీతికి తావులేని నవభారతం కోసం ఓటేసిన తోటి పౌరుల వివేకాన్ని ప్రశంసిస్తున్నా. వారు ఐక్య, పటిష్ఠ, ఆధునిక భారత్ కోసం ఓటేశారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేలా ప్రభుత్వం పనిచేస్తుంది.

ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే దిశగా సరైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకోసం "అందరి కృషితో అందరి అభివృద్ధి" అనే సూత్రానికి ప్రభుత్వం అంకితమవుతోంది. మీ అందరి క్రియాశీల భాగస్వామ్యం ద్వారానే ఇది సాధ్యం. ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతను తిరిగి పాదుగొల్పేందుకు మనం కలసి పనిచేయాలి. "కనిష్ఠ ప్రభుత్వం, గరిష్ఠ పాలన" అనే సూత్రం ఆధారంగా ప్రభుత్వం పనిచేస్తుంది. మా చర్యలన్నింటికీ మన సుసంపన్న నాగరికతకు సంబంధించిన మూల సూత్రాలే చుక్కానీ అవుతాయి.

**పేదరిక నిర్మూలన**

ఈ ప్రభుత్వం పేదలకు అంకితమవుతోంది. పేదరికానికి మతం లేదు. ఆకలికి ఏ కులం లేదు. నిర్వేదానికి ఎలాంటి భౌగోళిక హద్దులు లేవు. భారత్‌ను పేదరికం అనే శాపం నుంచి విముక్తి కల్పించడమే మనముందున్న అతిపెద్ద సవాల్. పేదరికాన్ని తగ్గించడం ద్వారానే ఈ ప్రభుత్వం సంతృప్తి చెందదు. దాన్ని నిర్మూలించడానికి కట్టుబడి ఉన్నాం. అభివృద్ధిలో మొదటి వాటా పేదలకే దక్కాలన్న గట్టి ఆశయంతో.. తక్షణం కనీస అవసరాలు కావాల్సినవారిపై మా దృష్టిని పెడతాం.

**ధరలకు పగ్గాలు**

ఆహార ద్రవ్యోల్బణానికి కళ్లెం వేయడానికి ప్రభుత్వం ప్రాముఖ్యత ఇస్తుంది. వ్యవసాయ, వ్యవసాయాధార ఉత్పత్తుల సరఫరాను మెరుగుపరచడంపై దృష్టి పెడతాం. బ్లాక్‌మార్కెటింగ్, అక్రమ నిల్వలను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రాల్లో అమలవుతున్న మేలైన విధానాలను చొప్పించి, ప్రజా పంపిణీ వ్యవస్థను సంస్కరిస్తాం.

**పల్లెలకు ఆసరాగా**

దేశంలో మూడింట రెండొంతుల మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నా.. వారికి సరైన సౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు కల్పించలేకపోయాం. పంచాయతీరాజ్ సంస్థలకు సాధికారత కల్పించడం ద్వారా గ్రామాల్లో ప్రజా జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సామాజిక ఆస్తులను సృష్టించడం, రోడ్లు, ఆవాసం, విద్యుత్, తాగునీరు వంటి కనీస మౌలిక వసతుల మెరుగుకు గణనీయ పెట్టుబడులు పెడతాం. "రుర్బన్" (రూరల్ అర్బన్) ఆలోచన ఆధారంగా పల్లె, పట్టణ తేడాను చెరిపేస్తాం. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పిస్తాం. అదే సమయంలో పల్లె విశిష్టతలను పరిరక్షిస్తాం.

**పట్టణాలకు పట్టం**

ప్రపంచస్థాయి సౌకర్యాలతో 100 నగరాలను నిర్మిస్తాం. పరిశుభ్రతపై దృష్టిపెడుతూ ఆదర్శ పట్టణాల్లో సమీకృత మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. స్వాతంత్ర్యం సముపార్జించి 75 ఏళ్లు పూర్తయ్యే నాటికి ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఏర్పాటు చేస్తాం. ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్, మరుగుదొడ్ల సౌకర్యం, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉంటుంది.

**పరిశుభ్రతకు పెద్దపీట**

మరుగుదొడ్లు లేకుండా ఇళ్లు ఉండకూడదు. చెత్తతో నిండిన బహిరంగ ప్రదేశాలు ఆస్కారం ఇవ్వకూడదు. దేశవ్యాప్తంగా ఆరోగ్యం, వ్యర్థ నిర్వహణ, పారిశుద్ధ్యం కోసం "స్వచ్ఛ భారత్ మిషన్" ను ప్రారంభిస్తాం.

**అన్నదాతా సుఖీభవ**

మన ప్రజల్లో ఎక్కువమందికి వ్యవసాయమే జీవనాధారం. ఇటీవలి కాలంలో మన రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. నిస్పృహలో అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ దురదృష్టకర పోకడను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. వ్యవసాయంలో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులను పెంచుతాం. ముఖ్యంగా వ్యవసాయ మౌలికవసతులపై

దృష్టిపెడతాం. శాస్త్రీయ విధానాలు, వ్యవసాయ పరిజ్ఞానం ద్వారా సేద్యాన్ని లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటాం. వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, ధరలు, పంటల బీమా తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తాం. పాడిపరిశ్రమ ఉత్పాదకత పెరిగేలా చూస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు రాయితీలు కల్పిస్తాం. సహకార రంగంలోని ప్రస్తుతమున్న చట్టాలను సమీక్షించి, లోపాలను సరిదిద్దుతాం. జాతీయ భూ వినియోగ విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుంది. దీనికింద వ్యవసాయానికి పనికిరాని భూమిని శాస్త్రీయంగా గుర్తించి, దాన్ని వ్యూహాత్మకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

**చుక్క చుక్కకూ మెరుగైన దిగుబడి**

ప్రతి పొలానికీ నీరు అనే నినాదంతో "ప్రధాన మంత్రి కృషి సించయీ యోజన" ను ప్రారంభిస్తాం. వరదలు, కరవు నివారణకు నదుల అనుసంధానం సహా ఆచరణసాధ్యమైన అన్ని అవకాశాలనూ పరిశీలించాల్సి ఉంది. "జల్ సంచయ్", "జల్ సించాన్" ద్వారా వాననీటి పరిరక్షణ, భూగర్భజలాల పరిపుష్టానికి చర్యలు తీసుకుంటాం. "చుక్క చుక్కకూ మెరుగైన దిగుబడి" కోసం సూక్ష్మ సేద్యాన్ని విస్తృతం చేస్తాం.

**ఆయుష్మాన్‌భవ**

అందరికీ అందుబాటులో, భరించదగిన ధరల్లో ఉండే సంపూర్ణ ఆరోగ్యవ్యవస్థ మన దేశానికి అవసరం. ఇందుకు జాతీయ ఆరోగ్య విధానాన్ని రూపొందిస్తాం. జాతీయ ఆరోగ్య హామీ కార్యక్రమాన్ని చేపడతాం. యోగా, "ఆయుష్" ను ప్రోత్సహిస్తాం. వైద్య నిపుణుల కొరతను అధిగమించేందుకు ఆరోగ్య విద్య, శిక్షణలో మార్పులు చేపడతాం. ఎయిమ్స్ తరహా సంస్థలను ప్రతి రాష్ట్రంలోనూ దశలవారీగా ఏర్పాటు చేస్తాం.

**అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు**

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, సమాజంలో బలహీన వర్గాల సంక్షేమం కోసం విద్య, ఆరోగ్యం, జీవనోపాధిలో సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థ కోసం చర్యలు తీసుకుంటాం. ఎస్టీల కోసం ప్రత్యేకంగా "వనబంధు కల్యాణ్ యోజన" ను ప్రారంభిస్తాం. మైనార్టీల్లో ఆధునిక, సాంకేతిక విద్యను వ్యాప్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. జాతీయ మదర్సా ఆధునికీకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. మహిళలకు పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కట్టుబడి ఉంది. ఆడపిల్లలను కాపాడటానికి, వారి విద్య కోసం భారీ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. ఇటీవలి కాలంలో మహిళలపై హింసాత్మక ఘటనలు పెరిగాయి. ఇలాంటి వాటిని ఉపేక్షించని విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుంది.

**రాష్ట్రాలతో కలిసికట్టుగా**

భారత్.. ఒక సమాఖ్య వ్యవస్థ. అయితే కొన్నేళ్లుగా సమాఖ్య స్ఫూర్తి పలుచబడుతోంది. రాష్ట్రాలు, కేంద్రం ఒకే టీమ్‌గా పనిచేయాలి. జాతీయ అంశాలకు సంబంధించి రాష్ట్రాలకు క్రియాశీల పాత్ర కల్పించేందుకు జాతీయ అభివృద్ధి మండలి, అంతర్ రాష్ట్ర మండలి వంటివాటికి ప్రభుత్వం జవసత్వాలు కల్పిస్తుంది. సహకార ఫెడరలిజం ద్వారా రాష్ట్రాలు వేగంగా పురోగతి సాధించేలా కేంద్రం వీలు కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. కాశ్మీరీ పండిట్‌లు తమ పూర్వీకుల భూభాగానికి తిరిగి వెళ్లేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం. అక్కడ.. వారు గౌరవం, భద్రత, జీవనోపాధికి హామీ లభించేలా చూస్తాం.

**పాలన వ్యవస్థ ప్రక్షాళన**

పారదర్శకమైన, సమర్థ పరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అవినీతిని అణచివేయడంలో లోక్‌పాల్ సంస్థకు ప్రాముఖ్యత ఉంది. ఆ చట్టానికి అనుగుణంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందిస్తుంది. స్వేచ్ఛగా పనిచేసుకునే అవకాశాన్ని కల్పించడం, వినూత్న ఆలోచనలను స్వాగతించడం ద్వారా బ్యూరోక్రసీలో నైతిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాం. నిర్దిష్ట కాలావధిలోగా ప్రభుత్వ సేవలు అందేలా పారదర్శక వ్యవస్థలు తెస్తాం. నిరుపయోగ చట్టాలు, నిబంధనలు, పాలనా వ్యవస్థలను తొలగిస్తాం. మంత్రిత్వశాఖలు, విభాగాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ రికార్డుల డిజిటైజేషన్ చేపడతాం.

**ఆధునిక భారత్**

ఈ-గవర్నెన్స్‌తో సాధికారత, సమర్థత వస్తుంది. ప్రజల జీవితాల్లో సమూల మార్పులు తెచ్చే శక్తి దీనికి ఉంది. ప్రభుత్వ విధానాల్లో మార్పు తెచ్చేందుకు ఐటీని ఉపయోగిస్తాం. వచ్చే ఐదేళ్లలో కీలక బహిరంగ ప్రదేశాల్లో వైఫై జోన్లను ఏర్పాటు చేస్తాం. ప్రతి గ్రామానికి, అన్ని పాఠశాలలకు దశలవారీగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు బ్రాడ్‌బ్యాండ్ హైవేను ప్రారంభిస్తాం. కేంద్రం నుంచి పంచాయతీ వరకూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వర్తించేలా ఈ-గవర్నెన్స్ ప్రణాళికను విస్తరిస్తాం. విధాన నిర్ణయాలు, పాలనలో ప్రజలకు పాత్ర కల్పించేందుకు సోషల్ మీడియా ఉపయోగిస్తాం.

**మౌలిక వసతుల కల్పన**

మౌలిక వసతులు సరిగా లేకపోవడం భారత్‌కు పెద్ద అవరోధం. వచ్చే పదేళ్ల కోసం మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందిస్తాం. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. ఈ రంగంలో రైల్వేల ఆధునికీకరణకు పెద్ద పీట వేస్తాం. హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెట్టే వజ్ర చతుర్ముఖ (డైమండ్ క్వాడ్రిలేటరల్) ప్రాజెక్టును ప్రారంభిస్తాం. సరకు రవాణాకు ముఖ్యంగా వ్యవసాయోత్పత్తుల రవాణాకు ప్రత్యేక రైల్ నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తాం. జాతీయ రహదారుల పథకం వేగంగా అమలయ్యే విధంగా కార్యక్రమాన్ని రూపొందిస్తాం. చిన్న పట్టణాలకూ విమానయాన సౌకర్యం కల్పించేందుకు తక్కువ వ్యయంతో కూడిన విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తాం. ఓడ రేవుల ఆధారిత అభివృద్ధి జరిగేలా ఒక అభివృద్ధి నమూనాను రూపొందిస్తాం. ప్రస్తుతమున్న ఓడరేవుల ఆధునికీకరణ చేపట్టడంతో పాటు, కొత్తగా ప్రపంచస్థాయి ఓడరేవులను అభివృద్ధి చేస్తాం. సాగర్‌మాలా ప్రాజెక్టులో భాగంగా ఓడరేవులను రహదారులు, రైలు మార్గాల ద్వారా ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తాం. జలరవాణాలో భాగంగా సముద్రతీర ప్రాంతాలను, నదులను ప్రధాన రవాణా మార్గాలుగా అభివృద్ధి చేస్తాం.

**ఇంధన సమృద్ధి దిశగా**

జాతీయ సమగ్ర ఇంధన విధానాన్ని రూపొందిస్తాం. సంప్రదాయ, సంప్రదాయేతర వనరుల మేలికలయికతో ఉండే విధంగా విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. ఈ విధానంలో భాగంగా జాతీయ సౌర విద్యుత్ కార్యక్రమాన్ని విస్తరిస్తాం. ఇళ్లను, పరిశ్రమలను గ్యాస్‌గ్రిడ్‌లతో అనుసంధానిస్తాం. బొగ్గు రంగంలో ప్రైవేటు పెట్టుబడులను పారదర్శకరీతిలో ఆకర్షించడానికి వీలుగా సంస్కరణలను అత్యవసరంగా తీసుకొస్తాం. అంతర్జాతీయ పౌర అణుఒప్పందాలను అమల్లోకి తెస్తాం. పౌర అవసరాల నిమిత్తం అణువిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తాం.

**పర్యావరణ పరిరక్షణ**

అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కలిసిసాగాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం పర్యావరణ, అటవీ అనుమతుల ప్రక్రియను పారదర్శకంగా రూపొందిస్తాం. పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేస్తాం. హిమాలయ పర్యావరణ పరిరక్షణకు జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం. నగరాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు పర్యావరణ హిత ఇంధనాలను ప్రోత్సహిస్తాం. విచక్షణాధికారాలతో అత్యంత విలువైన సహజవనరులను కేటాయించిన వ్యవహారాలపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయిన సంగతి తెలిసిందే. బొగ్గు, ఖనిజాలు, స్పెక్ట్రమ్ వంటి వనరుల కేటాయింపునకు పారదర్శక విధానాలను ప్రభుత్వం రూపొందిస్తుంది.

**సంస్కృతి పరిరక్షణ**

మన సుసంపన్న సాంస్కృతిక వారసత్వం పునాదులపైనే మన దేశ ఐక్యత నిలబడి ఉంది. మన దేశ భాషలు... సుసుంపన్న సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు, ఇతర విజయాలన్నింటికీ భాండాగారాలు. ప్రాంతీయ భాషల్లో నిబిడీకృతమై ఉన్న విలువైన సమాచారాన్ని డిజిటలీకరించడానికి ''ఈ-భాష'' పేరుతో జాతీయ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుంది.

**భద్రతలో రాజీ లేదు**

అంతర్గత భద్రతపై ఏ మాత్రం రాజీ లేదు. వామపక్ష అతివాదం, మత హింసను సమర్థంగా నియంత్రించడానికి రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి జాతీయ కార్యక్రమాన్ని రూపొందిస్తాం. రక్షణరంగంలో సంస్కరణలు చేపడతాం. రక్షణ రంగ సాధన సంపత్తి డిజైనింగ్‌లో, ఉత్పత్తిలో.. ప్రైవేటు సంస్థలు సహా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానం ఉంటుంది. రక్షణ రంగం ఉత్పత్తిలో ఎఫ్‌డీఐలను ప్రోత్సహిస్తాం. సాయుధ బలగాలను ఆధునికీకరించడం ద్వారా వాటి సన్నద్ధతను పెంచుతాం. కోస్తా భద్రత ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నేషనల్ మార్‌టైమ్ అథారిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. పదవీవిరమణ అనంతరం కూడా సైనికుల బాగోగులను చూడడానికి వెటరన్స్ కమిషన్‌ను నియమిస్తాం. మన సైనికుల సాహసాన్ని గౌరవిస్తూ జాతీయ యుద్ధ స్మారకాన్ని నిర్మిస్తాం. ఒకే హోదాకు ఒకే పింఛను పథకాన్ని అమలు చేస్తాం.

**ఇరుగు మంచి... పొరుగు మంచి..**

దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పరస్పర ప్రయోజనాలు చేకూరేలా అంతర్జాతీయ సంబంధాలను నెరపుతాం. స్వీయ అస్తిత్వ భారత్‌ను, ఆత్మవిశ్వాస భారత్‌ను, బలమైన భారత్‌ను నిర్మిస్తాం. ప్రమాణస్వీకారానికి సార్క్ దేశాధినేతలను ఆహ్వానించడం ద్వారా విశిష్ట సంకేతాలను పంపాం. ప్రశాంతమైన, సుస్థిరమైన, ఆర్థికంగా పరస్పర ఆధారితమైన ఇరుగుపొరుగును ఏర్పర్చుకోవడానికి ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో దీన్ని బట్టి అర్థమవుతుంది. వాణిజ్యం, ఇంధనం, విద్య సహా పలు రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యం

నెలకొల్పుకోవడానికి మా ప్రభుత్వం పునరుత్తేజంతో పని చేస్తుంది. ఐరోపాతో సహకారానికీ ప్రభుత్వం ప్రాముఖ్యం ఇస్తుంది.

**మాతృభూమికి సేవ చేయండి**

కష్టించి పని చేసే, ప్రతిభాసంపన్నులైన భారతీయులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నారు. వందేళ్ల క్రితం 1915లో మహాత్మాగాంధీ అనే అత్యున్నత ప్రవాస భారతీయుడు స్వదేశానికి తిరిగివచ్చి దేశ గతినే మార్చేశారు. 2015లో మళ్లీ ప్రవాసభారతీయ దినోత్సవం జరుపుకుంటున్నాం. స్వదేశానికి మహాత్ముడు తిరిగి వచ్చి వందేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని వేడుకగా జరుపుకొనే తరుణంలో భారత్‌తో ప్రతి ప్రవాసభారతీయుడి సంబంధాన్నీ బలోపేతం చేసే విధంగా మనం చర్యలు తీసుకోవాలి. భారత్ అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలి.

**ఆర్థికసంస్కరణలు**

ఆర్థికంగా మనం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాం. భారత ఆర్థికవ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది. విధానాల రూపకల్పన పారదర్శకంగా ఉండేలా చేస్తాం. పెట్టుబడుల ప్రవాహానికి మార్గం సుగమం చేసేలా పన్నుల విధానాన్ని సరళీకరిస్తాం. రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని వస్తుసేవల పన్ను(జీఎస్‌టీ) విధానాన్ని ప్రవేశపెట్టడానికి కృషి చేస్తాం. వ్యాపార రంగాన్ని ప్రోత్సహించే విధంగా సంస్కరణలు చేపడతాం. ఉద్యోగ, ఆస్తుల కల్పనకు ఉపయోగపడే రంగాల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహిస్తాం. అంతర్జాతీయంగా పోటీపడే విధంగా వస్తూత్పత్తి రంగ కూడలిగా భారత్ అవతరించాలి. ఆ స్థాయిలో నైపుణ్యాలు, వేగం, ప్రమాణాలు ఉండాలి. ఇందుకోసం ప్రభుత్వం.. ప్రపంచస్థాయి పెట్టుబడుల ప్రాంతాలను, పారిశ్రామిక ప్రాంతాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తుంది. అనుమతుల జారీకి కేంద్రం స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ ఏకగవాక్ష వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది.

అంతర్జాతీయ వాణిజ్యంలో మన వాటా పెరిగేందుకు వీలుగా వివిధ ప్రక్రియలను సరళీకరిస్తాం. చిన్నస్థాయి పరిశ్రమలు, హస్తకళల రంగాలకు సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్, పెట్టుబడుల అంశాల్లో తగిన మద్దతు ఇచ్చి ప్రోత్సహిస్తాం. ఈ రంగాల్లో ఎగుమతులను ప్రోత్సహిస్తాం. చేనేత కార్మికుల పని పరిస్థితులను మెరుగుపరుస్తాం. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాం.

**యువశక్తి ప్రజ్వలన**

ఎక్కువ యువజనాభా కలిగిన దేశం మనది. దీన్ని ప్రయోజనంగా మార్చుకోవాలంటే.. మన యువతకు సరైన విద్య, నైపుణ్యాలు కల్పించాలి. భారీగా ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను, వర్చువల్ తరగతి గదులను ప్రారంభిస్తాం. మన విద్యా సంస్థల్లో నాణ్యత, పరిశోధన, నవ్యత కొరతను ఎదుర్కొనేందుకు జాతీయ విద్యా విధానాన్ని రూపొందిస్తాం. ప్రతి రాష్ట్రంలోనూ ఐఐటీ, ఐఐఎంలను ఏర్పాటు చేస్తాం. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు సాధికారత కల్పించేందుకు జాతీయ ఈ-లైబ్రరీని ప్రారంభిస్తాం. వృత్తి విద్యా (వొకేషనల్) కోర్సుల అర్హతలకు సమాన హోదా ఇచ్చేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. నైపుణ్య భారత్‌ను సాకారం చేసే దిశగా జాతీయ బహుళ నైపుణ్య మిషన్‌ను ప్రభుత్వం ప్రారంభిస్తుంది.

**కెరియర్ కేంద్రాలుగా ఉపాధికల్పన కేంద్రాలు**

ఉద్యోగావకాశాలను విస్తృతం చేయడానికి వీలుగా కార్మికుల ఆధారిత వస్తూత్పత్తి రంగాన్ని ప్రోత్సహిస్తాం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా కూడా ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాం. పర్యాటక రంగ అభివృద్ధికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. 50 పర్యాటక సర్క్యూట్లను నెలకొల్పే ప్రాజెక్టును చేపడతాం. ఉపాధి కల్పన కేంద్రాల(ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలు)ను కెరియర్ కేంద్రాలుగా రూపాంతరీకరిస్తాం. ఈ కేంద్రాల ద్వారా యువతను ఉద్యోగ అవకాశాలకు అనుసంధానిస్తాం. కెరియర్ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్, శిక్షణ అందుతుంది.

**ఐదు "టి" లే మన బలం**

''ట్రెడిషన్ (సంప్రదాయం), టాలెంట్ (ప్రతిభ), టూరిజం(పర్యాటకం), ట్రేడ్(వాణిజ్యం), టెక్నాలజీ (సాంకేతిక పరిజ్ఞానం) అనే ఐదు "టీ" ల బలంపై ఆధారపడి బ్రాండ్ ఇండియాను పునరుజ్జీవింపచేస్తాం"

**త్రీడీలో భారతీయం**

"ప్రజలు సుసంపన్న, క్రియాశీల, చైతన్యపూరిత భారత్‌ను చూడాలనుకున్నారు. అంతర్జాతీయంగా భారత్ మళ్లీ మన్ననలు పొందాలని కోరుకుంటున్నారు. డెమొక్రసీ (ప్రజాస్వామ్యం), డెమొగ్రఫీ (జనసంపద), డిమాండ్ అనే మూడు "డి" మన పక్షాన ఉండగా ఈ అంచనాలను సాకారం చేసుకునేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉంది" ●

# నైపుణ్యాల భారత్‌ను ఆవిష్కరిద్దాం: ప్రధాని పిలుపు

## పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగం

▲ కుంభకోణాల ముద్రను చెరిపేద్దాం
▲ పేద ప్రజల కోసమే ఈ ప్రభుత్వం
▲ యువశక్తే మన బలం, సంపద
▲ విపక్షాలను కలుపుకొని వెళ్తాం



భారత్‌ను కుంభకోణాల ముద్ర నుంచి బయటపడేసి నైపుణ్యాల దేశంగా మారుద్దామని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి పార్లమెంట్ సభ్యులంతా కలిసి రావాలని కోరారు. రాష్ట్రాలను కలుపుకొని వెళ్తామంటూ స్నేహహస్తం చాచారు. లోక్‌సభ ఎన్నికల్లో అఖండ విజయంతో భాజపా గర్వం తలకెక్కించుకుందని విపక్షం చేసిన ఆరోపణలను తిరస్కరించారు. మహిళలపై అత్యాచారాలు, దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాని ఉభయసభల్లోనూ వినమ్ర సమాధానం ఇచ్చారు. లోక్‌సభలో 50 నిమిషాల పాటు, రాజ్యసభలో 45 నిమిషాల పాటు ఆయన ప్రసంగించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బియాస్‌నదిలో తెలుగు విద్యార్థులు కొట్టుకుపోయి దుర్మరణం పాలవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో తొలిసారిగా మోడీ చేసిన ప్రసంగం ఆద్యంతం ఆలోచింపచేసింది. శ్రోతల మనస్సును తాకింది. సంక్షేమం – అభివృద్ధి, విద్య – ఉపాధి, ఆధునికత – విలువలు ఇలా ఏ అంశాన్నీ వదలకుండా ప్రభుత్వ ప్రాధమ్యాలను వివరించారు. విశ్లేషించారు. మధ్యమధ్యలో నవ్వులు పూయించారు. ఇతిహాసాలను ప్రస్తావించారు. మోడీ సమాధానం తర్వాత ధన్యవాద తీర్మానానికి ఏకగ్రీవంగా పార్లమెంట్ ఆమోదం తెలిపింది.

సమాఖ్య స్ఫూర్తికి కట్టుబడి ఉన్నట్లు ప్రధాని మోడీ స్పష్టం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "పెద్దన్న వైఖరి తరహాపై మాకు విశ్వాసం లేదు. సహకార సమాఖ్యస్ఫూర్తిపై మాకు నమ్మకం ఉంది." అని అన్నారు. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల మధ్య, కేంద్రం–రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరపోటీ ఉండాలని అభిలషించారు. "మా రాష్ట్ర అభివృద్ధి నమూనా.. గుజరాత్ అభివృద్ధి నమూనా కన్నా మెరుగైనది'' వంటి ప్రకటనలు వినడానికి తాను ఉత్సాహంతో ఎదురు చూస్తున్నట్లు మోడీ చెప్పారు. గుజరాత్ అభివృద్ధి నమూనా కన్నా తమిళనాడు అభివృద్ధి నమూనాయే మెరుగు అని ఒక సభ్యుడు అనడాన్ని ప్రస్తావిస్తూ ఈ రకమైన పోటీ భావనే.. గుజరాత్ సాధించిన విజయాన్ని చాటిచెబుతోందన్నారు. ఏ రాష్ట్ర నమూనా ఆ రాష్ట్రానికే ప్రత్యేకమని చెబుతూ "ఎడారి జిల్లా కచ్‌లోని అభివృద్ధి పద్ధతులను పచ్చదనాల జిల్లా వల్సాద్‌లో అమలు చేయాలంటే కుదరదు." అని అన్నారు. వాన నీటి పరిరక్షణ చర్యలకు తమిళనాడును, ప్రజాపంపిణీ వ్యవస్థ విజయాలకు ఛత్తీస్‌గఢ్‌ను, కుటుంబశ్రీ నమూనాకు కేరళను, గిరిజనాభివృద్ధికి

నాగాలాండ్‌ను ప్రశంసించారు. పశ్చిమబెంగాల్లో గత 35 ఏళ్లుగా జరిగిన విధ్వంసాన్ని సరి చేయడానికి తన సోదరి మమతాబెనర్జీ ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని ప్రశంసించారు.

అవినీతిని ఉపేక్షించేది లేదని, ప్రజాప్రతినిధులు నేరాలకు పాల్పడితే వూరుకునేది లేదని ప్రధాని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులపై పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించి తప్పు చేసిన వారికి శిక్షపడేలా చేస్తామని పునరుద్ఘాటించారు. "పార్లమెంట్‌కు ఈ సామర్థ్యం ఉంది. ఎంపీలపై పెండింగ్ కేసులను ఏడాదిలోగా విచారించడానికి సుప్రీంకోర్టు సహాయం తీసుకుంటాం. చట్టం అంటే భయం ఏర్పడాలి." అని మోడీ అన్నారు. మైనారిటీల భద్రతపై కొంత మంది సభ్యులు వ్యక్తం చేసిన ఆందోళనలను ప్రస్తావించిన ప్రధాని.. ముసల్మాన్ భాయ్ అని సంబోధిస్తూ "ఒక వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలంటే అతని దేహంలోని ప్రతి అవయవం ఆరోగ్యంగా ఉండాలి. అలాగే దేశంలోని అన్ని వర్గాలూ, అన్ని మతాలూ సుసంపన్నంగా ఉంటేనే దేశం సుసంపన్నంగా ఉంటుంది." అని అన్నారు. పునేలో ఇటీవల ఒక ముస్లిం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని హతమార్చిన సంఘటనపై, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూ అత్యాచార, హత్య సంఘటనలపై స్పందిస్తూ "జరిగింది ఎంతో బాధాకరం. మన అంతరాత్మ మనల్ని క్షమించదు.'' అని స్పష్టం చేశారు. నిర్ణయాలను సాహసోపేతంగా తీసుకోవాలంటూ విమర్శలతో తాను నిరుత్సాహ పడనని చెప్పారు. "విమర్శలను స్వాగతిస్తాను. విమర్శలు ఎంత ఎక్కువగా వస్తే అంత మంచిది. అది దేశ సంక్షేమం కోసమే. ప్రజాస్వామ్యంలో విమర్శల వల్ల బలం చేకూరుతుంది. మార్గదర్శకంగా ఉంటుంది." అని అన్నారు. ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారంటూ కొంత మంది సభ్యులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని, గుజరాత్ ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు స్వీకరించినప్పుడూ ఇలాంటి సందేహాలే వచ్చాయని గుర్తు చేశారు. గుజరాత్ గ్రామాలకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలని తాను అభిలషించినప్పుడు సందేహాలు వ్యక్తమయ్యాయని, కానీ ఆ ఆకాంక్షను నెరవేర్చామని చెప్పారు.

- పార్లమెంట్‌లో ప్రసంగించడం నాకు ఇదే తొలిసారి. ఈ రోజు ఏమైనా తప్పు చేసి ఉంటే క్షమించండి.
- గెలుపోటముల తాలూకూ చేదును మరిచిపోండి. దేశాభివృద్ధి కోసం మనం కలిసి పని చేయాలి. మనం మార్పు తీసుకురాగలం. మీరు (విపక్షం) లేకుండా నేను ముందడుగు వేయాలనుకోవడం లేదు. సంఖ్యాబలం ఆధారంగా ముందుకు వెళ్లాలనుకోవడం లేదు. సమష్టి నిర్ణయం ఆధారంగానే అడుగు వేద్దామనుకుంటున్నాను. అవసరమైతే మీ సూచనలు తీసుకుని ముందుకెళ్తాం.
- రాష్ట్రపతి ప్రసంగం మా దృష్టిలో మొక్కుబడి సంప్రదాయం కాదు. ఆయన ప్రసంగంలో చెప్పిన ప్రతి విషయానికీ పవిత్రత ఉంది.
- ప్రజల ఆశలకు లోక్‌సభ సభ్యులంతా పరిరక్షకులు. రాష్ట్రపతి ప్రసంగంలో పేర్కొన్న లక్ష్యాలన్నింటినీ సాధించడానికి సభ్యులంతా కృషి చేయాలి.
- మన ప్రజాస్వామ్య విలువలు ఉన్నతమైనవి. అట్టడుగు స్థాయి వ్యక్తికి కూడా మన ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంది.
- రాష్ట్రపతి తన ప్రసంగంలో "రర్బన్" (Rurban) అన్న పదాన్ని వాడారు. అంటే పట్టణ సౌకర్యాలతో పాటు గ్రామీణ జీవం ఉట్టిపడే చోటు.
- గ్రామాల్లోని పాఠశాలల్లో మంచి ఉపాధ్యాయులు ఉండకపోవచ్చు. అయితే ఉపగ్రహాల ద్వారా అక్కడి పిల్లలకు పాఠాలు చెప్పడానికి సాంకేతిక పరిజ్ఞానం వీలు కల్పిస్తోంది.
- నిరంతర విద్యుత్ సరఫరా చేస్తూ, విద్యావకాశాలు కల్పిస్తూ, పరిశ్రమలను స్థాపిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తే ఎవరూ వలస వెళ్లరు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై మనం దృష్టి సారించాలి.
- కొన్నేళ్లుగా పప్పు ధాన్యాలపై పరిశోధనలే జరగడం లేదు. పప్పుధాన్యాల్లో మాంసకృతులను పెంచలేకపోతున్నాం. మన శాస్త్రవేత్తలు ఇందుకు పరిష్కారం చూపలేరా? మన

వ్యవసాయ విశ్వవిద్యాలయాలను, రైతులను ఆధునికీకరించలేమా?

- సిక్కిం చిన్న రాష్ట్రమే కావచ్చు. కానీ ఒక ముఖ్యమైన పని చేసింది. త్వరలో ఆ రాష్ట్రం పూర్తి స్థాయి సేంద్రీయ రాష్ట్రంగా అవతరించనుంది. అక్కడ మొత్తం వ్యవసాయ ఉత్పత్తులన్నీ సేంద్రీయ సాగు ద్వారా రానున్నాయి. మొత్తం ఈశాన్య ప్రాంతాన్నే సేంద్రీయ సాగు కేంద్రంగా ఎందుకు మలచకూడదు?

- ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తామని హామీ ఇచ్చాం. అది వట్టి హామీ మాత్రమే కాదు. అదొక తీర్మానం. దానికి కట్టుబడి ఉన్నాం.

- జనాభాలో 65 శాతం యువజనులే. ఈ విషయంలో చైనా వార్థక్యాన్ని...మనం యవ్వనాన్ని సంతరించుకుంటున్నాం. దరిమిలా నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించాల్సిన తక్షణావసరం ఉంది.

- ప్రపంచంలో ప్రస్తుతం మనదేశంపై "కుంభకోణాల భారత్" గా ముద్ర పడింది. దానిని "నైపుణ్యాల భారతావని" గా మార్చుకోవలసిన తక్షణావసరం ఉంది. ఈ విషయంలో రాజీపడబోం. అవినీతిని అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞానం సాయం తీసుకుంటాం. తప్పు చేసిన వారినెవ్వరినీ ఉపేక్షించం. జైలుకు పంపిస్తాం.

- ఎవరైనా సరే పైకెదగాలంటే నైపుణ్యాలు...చక్కటి సామర్థ్యం అవసరం. కేవలం డిగ్రీ పట్టా ఉండగానే సరిపోదు. విద్య, నైపుణ్యాల అభివృద్ధి మధ్య సంతులనం సాధించాలి.

- యావత్ ప్రపంచానికీ ఇప్పుడు కార్మికశక్తి అవసరం ఎక్కువగా ఉంది. మనం అధ్యాపకులు...వైద్యులను విదేశాలకు పంపలేమా? వ్యాపారవేత్త డాలర్లను తీసుకొస్తాడు. అదే అధ్యాపకులైతే విద్యావంతులైన ఒక తరాన్నే తెస్తుంది.

- నా చిన్నతనం నుంచీ సైకిళ్లకు మరమ్మతులు చేస్తున్న ఓ ముస్లింను చూసే వాడిని. ఇప్పుడు ఆయన తాలూకు మూడోతరం కూడా అదే పనిచేస్తోంది. నేటికీ వారి పరిస్థితి ఎందుకు అలాగే ఉంది? మనం సమాజంలోని అందరికోసం సమానంగా శ్రమించాలి. సమాజంలోని కొందరు బలహీనంగా ఉంటే...సమాజం యావత్తూ ఎట్టి పరిస్థితుల్లోనూశక్తిమంతంగా ఉండదు.

- ఓ అధ్యాపకురాలు పాఠం చెప్పేటప్పుడు తాను దేశం కోసమే చదువుచెబుతున్నట్లుగా భావించుకోగలగాలి.

- భారతావనిలో దేశభక్తికి కొదవలేదు. దేశప్రజలంతా కలిసి క్రికెట్ బృందాన్ని ఉత్సాహపరుస్తున్నప్పుడు...దేశం కోసం వారాపని చేయలేరా?

- నేను స్వాతంత్ర్యానంతరం జన్మించడంతో దేశం కోసం ప్రాణత్యాగం చేసే అవకాశం దక్కలేదు. అయితే, నా మాతృభూమి కోసం జీవించే మహదావకాశం లభించింది.

- ములాయంసింగ్ యాదవ్ ఆయనకు ప్రభుత్వాన్ని నడిపిన అనుభవం ఉందని చెబుతున్నారు. చేసిన వాగ్దానాలన్నింటినీ ఎలా నెరవేరుస్తావని నన్ను అడుగుతున్నారు. ఓ ప్రయత్నం చేద్దామంటున్నాను. ఏదో ఓ మార్గాన్ని అన్వేషిద్దాం. ఒకవేళ ఏదైనా సమస్య వచ్చిందనుకోండి...మార్గనిర్దేశం చేయడానికి ములాయంసింగ్ వంటి సీనియర్ నేతలు ఉండనే ఉన్నారు కదా!

- సత్యం...ధర్మం గురించి తెలుసా అని ఒకసారి దుర్యోధనుడిని ఎవరో అడిగారు. వాటి గురించి తనకు బాగా తెలుసనీ...అయితే, వాటిని ఆచరించే లక్షణాలు తన రక్తంలోనే లేవని ఆయన జవాబిచ్చాడు. ఇప్పుడు మహాభారతం లేదు. కౌరవులూ లేరు. పాండవులూ లేరు. అయితేనేం, నేడు అందరూ కూడా పాండవుల వంటి విజయాన్నే కోరుకుంటారు తప్ప...కౌరవుల్లా ఉండాలని ఎవరూ కలలో కూడా అనుకోరు. విజయం నుంచే ఎవరైనా సరే వినమ్రతను నేర్చుకుంటారు (భాజపాను కౌరవులతో, కాంగ్రెస్‌ను పాండవులతో కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే పోల్చడాన్ని ప్రస్తావిస్తూ.. ●

# వనరుల సద్వినియోగంతోనే ఆర్థికాభివృద్ధి

- డా॥ జయప్రకాష్ నారాయణ్

ఇటీవలి కాలంలో దేశంలో వివిధ ప్రాంతాలలో ఆర్థికాభివృద్ధి పథకాలకు, నిర్వాసితుల హక్కుల పరిరక్షకులకు మధ్య సంఘర్షణ పెరుగుతోంది. నర్మదా నదిమీద సర్దార్ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో జరిగిన రభస ఈ సంఘర్షణకు అద్దం పట్టింది. ప్రపంచ చరిత్రలో 20వ శతాబ్దం అసాధారణమైనది. మొదటిసారిగా మనిషి రోదసీలో ప్రయాణించటం, చంద్రుడి మీద కాలు పెట్టటం, ఎవరెస్టు ఎత్తులను, సముద్రపు లోతుల్ని అధిగమించటం, మన అవసరాల మేరకు ఆహారోత్పత్తి చేయటం, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవటం, అంటువ్యాధులను అరికట్టటం, వ్యాధి నిరోధక టీకాలను రూపొందించటం, ప్రాణాంతక మయిన జబ్బులను నయం చేయటానికి కొత్త ఔషధాలు తయారు చేయటం, విద్యుచ్ఛక్తిని ప్రపంచమంతటా పంపిణీ చేయటం, ప్రజల సౌఖ్యానికి కావలసిన అన్ని హంగుల్ని ఏర్పాటు చేసుకోవటం, క్షణాలమీద భూమండలంలో సుదూరంగా ఉన్నవాళ్ళతో మాట్లాడ గలగటం, ఎక్కడ ఏం జరిగినా ఇళ్ళలో ఉండి అప్పటికప్పుడు దర్శించగలగటం, కనురెప్పపాటులో సమాచారాన్ని ఎక్కడికైనా అందించగలగటం, గతంలో చక్రవర్తులకు కూడా అందని సర్వ సుఖాలు అనుభవించటం ఇవన్నీ 20వ శతాబ్దం మనకిచ్చిన అపురూప వరాలు. అందుకే నేడు ఆహారానికి ధర పలకటం లేదని వాపోతున్నాం. ఆ కారణంగానే అందరికీ ఉపాధి లేకపోతే అన్యాయంగా భావిస్తున్నాం. ఈ ఆధునికీకరణ వల్లనే- అక్షర జ్ఞానం లేకపోవటం క్షంతవ్యం కాదని వాదిస్తున్నాం. ఈ అభివృద్ధి వల్లనే నివారించదగ్గ వ్యాధులకు గురై మరణిస్తే ప్రభుత్వాలను నిలదీస్తున్నాం. ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మున్నెన్నడూ లేనంతగా ప్రజల స్వేచ్ఛను పెంచింది. అవకాశాలనిచ్చింది; సంపద సృష్టించింది; వస్తువులను, సేవలను ఉత్పత్తి చేసింది, జీవన కాలాన్ని, జీవన ప్రమాణాన్ని పెంచింది.



**తాబట్టిన కుందేలుకి మూడేకాళ్లు**

ప్రతి విజయానికి మనం కొంత మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది. తల్లి ఉద్యోగానికి వెళితే పిల్లల బాగోగులు చూసుకోవటం కష్టం కావచ్చు. తండ్రి వ్యాపారంలో మునిగి తేలితే కుటుంబంతో తగిన సమయం గడపటం సాధ్యం కాకపోవచ్చు. మోటారు వాహనంలో ప్రయాణం చేస్తే ప్రమాదాలు అప్పుడప్పుడూ జరగవచ్చు. కొన్ని ఔషధాలను వాడితే కొద్ద మంది రోగులకవి వికటించవచ్చు ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే వాతావరణ కాలుష్యం పెరగవచ్చు. పెద్ద డ్యాములను నిర్మిస్తే కొందరు నిర్వాసితులు కావచ్చు. బొగ్గును కాలిస్తే వాతావరణంలో వేడి పెరిగి ధ్రువ ప్రాంతాలలో మంచు కరిగిపోవచ్చు. నగర వాసం వల్ల జీవన వేగం పెరిగి మానసిక శాంతి కరవు కావచ్చు. విదేశీ ప్రభావం వల్ల మన సంస్కృతిలో, ఆచార వ్యవహారాలలో మార్పులు చోటు చేసుకోవచ్చు. ఇలా ఆధునిక ప్రపంచంలో ఓ వంక అభివృద్ధిని, వేగాన్ని ఆశించేవారికి, మరోవంక ప్రాచీనతను ప్రశాంతతను ప్రకృతిని ఆరాదించేవారికి మధ్య సంఘర్షణ చెలరేగటం సహజం. భావాల మధ్య చెలరేగే సంఘర్షణను అదుపు చేయటాకికి నాగరిక ప్రపంచంలో సరైన ఏర్పాట్లుండాలి. తాబట్టిన కుందేలుకి మూడే కాళ్ళని అందరూ భీష్మించుకు కూర్చుంటే ఇక సయోధ్య సాధ్యం కాదు. సర్దార్ సరోవర్ ప్రాజెక్టు విషయంలో ప్రస్తుతం జరుగుతోంది అదే. సుదీర్ఘమయిన విచారణ తరువాత ఇటీవలే సుప్రీంకోర్టు ఈ డ్యాము విషయమై తీర్పు న్చింది. నిర్వాసితుల పునరావాసానికి తగిన ఏర్పాట్లు చేయాలని, 90 మీటర్లకు డ్యాము ఎత్తును పరిమితం చేయాలని, ఒకవేళ అంతకంటే ఎత్తు పెంచాలంటే ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకుని నిర్వాసితుల ప్రయోజనాలు కాపాడాకే అందుకు అనుమతించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పులను సహేతుకంగా విమర్శించటంలో తప్పులేదు. అలా విమర్శించే హక్కు పౌరులకు ఉంది. అయితే నాకిష్టం లేని తీర్పునిస్తే దాన్ని

ఖాతరు చేయనని, నాకిష్టమైన తీర్పునిస్తే గౌరవిస్తానని ప్రతిపౌరుడు భావిస్తే ఇక రాజ్యాంగానికి, చట్టబద్ధ పాలనకు, ప్రజాస్వామ్యానికి అర్థమే లేదు. 'బడితె ఉన్నవాడిదే బర్రె' చందాన ప్రతివాళ్లు ప్రవర్తిస్తే ఇక దేశాన్ని అరాచకత్వం వైపునకు నడిపినట్లే. ఇటీవలి కాలంలో చాలా మంది పర్యావరణ పరిరక్షణ వాదులుప్రభుత్వ బలహీనతను ఆసరాగా చేసుకుని కోర్టులనాశ్రయించి సంప్రదాయం దేశంలో పెరిగింది. న్యాయమూర్తులు అసాధారణమైన తీర్పులు (కొన్ని సందర్భాలలో వారి పరిధిని అతిక్రమించి కూడా) ఇచ్చినప్పుడు దూరదృష్టి లేకుండా ప్రశంసించిన వారు ఇలాంటి ఉద్యమకారులే! ఇప్పుడు ఆ కోవకు చెందినవారే సుప్రీంకోర్టు వారి వాదనను తిరస్కరిస్తే న్యాయస్థానాలను శ్రుతిమించి విమర్శించటం విచిత్రం! రాజకీయంగా, పాలనపరంగా సాధించవలసిన అంశాలకు కోర్టులే పరిష్కారం చూపుతాయని ఆశించటం పొరపాటు.

## తర్కబద్ధమైన చర్చ అవసరం

ఎడ్మండ్ బర్క్ ఓ సందర్భంలో చెప్పినట్లు, "నీవు చెప్పే వాదనను నేను సుతరామూ అంగీకరించను. కాని ఆ వాదన చేసే నీ హక్కును సంరక్షించటం కోసం అవసరమైతే ప్రాణమొడ్డుతాను" అనే స్వేచ్ఛావాదం ప్రజాస్వామ్యానికి ప్రాణప్రదమైనది. కానీ, కొందరు నర్మదా ప్రాజెక్టు వ్యతిరేకులు ఈ మౌలికమైన ప్రజాస్వామ్య సూత్రాన్ని విస్మరిస్తున్నారు. తమ మాటను వ్యతిరేకించే వారిలో అవినీతి, అనైతికత, ఆధర్మం చోటు చేసుకున్నాయని వాదిస్తున్నారు. తమ వాదనను ఆమోదించే వారు మాత్రమే సత్యానికి, ధర్మానికి, నిజాయతీకి లోబడిన వారని మొండిపట్టు పడుతున్నారు. ఈ కుతర్కం అత్యంత ప్రమాదకరమైనది. అవతలివాళ్ళ వాదన నచ్చకపోతే విమర్శించటంలో తప్పులేదు. ప్రజాస్వామ్యంలో ఏ చర్చ జరిగినా మూడు సూత్రాలు పాటించాలి. మొదటిది వాస్తవాలు ఎప్పుడూ చర్చల ద్వారా తేలవు. అలాంటి అంశాల విషయంలో చర్చలకు దిగటం వ్యర్థం. రెండోది-ఏ వాదమూ చివరికి పిడివాదంగా, మొరటుగా మారకూడదు. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. అధిక ఉత్పత్తి ఉత్పాదకత, సహజ వనరుల సద్వినియోగం, ఉపాధి కల్పన, ఆర్థికప్రగతి అవసరం. అదే సమయంలో పర్యావరణంలో సమతూకం, ప్రకృతి పరిరక్షణ అవసరం. రెంటినీ బేరీజు వేసుకుని సమన్వయం సాధించాలేగాని ఒకదాని కోసం రెండో దాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయటం సంకుచిత ధోరణి అవుతుంది. ఇక మూడోది, అభిప్రాయభేదాలున్న ప్రతివాళ్ళనూ ఆగర్భ శత్రువులుగా పరిగణించటం, వాళ్ళ నిజాయతీని, చిత్తశుద్ధిని శంకిచటం చాలా ప్రమాదకరమైన ధోరణి. ప్రతి మనిషికీ వాస్తవాల ఆధారంగా తన జీవితానుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఓ దృక్పథాన్ని ఏర్పరచుకునే హక్కు ఉంది. ఆ దృక్పథానికి అనుగుణంగా ప్రతి అంశంపైన కొన్ని అభిప్రాయాలకు వచ్చే హక్కు, వాటిని ప్రకటించే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉంది. ఎవరైనా ఆ భావాలతో ఏకీభవించనంత మాత్రన తిట్లపురాణాన్ని విప్పటం, అవతలి వాళ్లను సమాజ ద్రోహులుగా వర్ణించటం మూర్ఖులు చేసే పని. ఇలాంటి వితండవాదమే నియంతృత్వానికి దారితీస్తుంది. వాస్తవాలను స్థూలంగా గమనిస్తే కొన్ని విధానపరమయిన అంశాలు ఎంతో క్లిష్టమయినవని తెలుస్తుంది. నీటిపారుదల ప్రాజెక్టులనే తీసుకుంటే ఈ విషయం తేటతెల్లమవుతుంది. భారతదేశానికి మంచి నీటి వనరులు చాలా తక్కువ. ఐరోపాలోని దేశాల మాదిరిగా మనదేశంలో ప్రతినెలా మూడు వానలు కురవవు. మన ఉపఖండంలో వర్షపాతమంతా రుతుపవనాల రూపంలో ఏడాదికి కొద్ది నెలలలోనే కురుస్తుంది. అందునా సింహభాగం తుపానుల రూపంలో కొద్దిరోజులలోనే కురుస్తుంది. కాబట్టి కురిసే నీటిలో అత్యధిక శాతం వరదనీటి రూపంలో సముద్రం పాలవుతోంది. వరదలు వచ్చాక నెల గడవగానే మళ్ళీ నీటికి కటకటలాడటం, దుర్భిక్ష పరిస్థితులు వేధించటం అందరికీ అనుభవమే. ఇదేదో కొత్తగా 20వ శతాబ్దంలో వచ్చిన ఇబ్బంది కాదు. నిరంతరం ఈ వేదనను అనుభవిస్తూనే ఉన్నాం. అందుకే శ్రీనాధుడు రాయలసీమలో ఆకలి బాధను అంత వేదనాభరితంగా వర్ణించాడు. ఆ కారణంగానే బ్రిటిష్ కాలంలోవచ్చిన ఎన్నో క్షామాలు చరిత్రపుటంకెక్కాయి. మనదేశంలో పెద్ద నదులు వానకాలంలో మహోధృతంగా ప్రవహిస్తాయి. అదే చలికాలంలోనో, వేసవిలోనో చూస్తే నీటి చుక్క కనిపించదు. హిమాలయాలలో పుట్టి మంచు కరగటం వల్ల ప్రవహించే సింధు, గంగానదులు, వాటి ఉప నదులు తప్ప భారత ఉపఖండంలో మిగిలిన అన్ని నదుల తీరు ఇదే. ఈ దేశంలో తాగునీటికి, సాగునీటికి నోచుకోక కోట్ల మంది కడగళ్లపాలవుతున్నారు. నదీ జలాలను సద్వినియోగం చేసుకోవడానికి పెద్ద ఆనకట్టలు, జలాశయాలు అవసరమయ్యాయి. అందుకే భాక్రా, నంగల్ డ్యాములు హీరాకుడ్, దామోదర్‌లోయ, మహానది, నాగర్జునసాగర్,

తుంగభద్ర ఇత్యాది ప్రాజెక్టులు కట్టుకున్నాం. స్వతంత్రానికి పూర్వమే గోదావరి మీద ధవళేశ్వరం, కృష్ణ మీద విజయవాడలో ప్రకాశం బ్యారేజీ, కావేరి మీద శ్రీరంగం - ఇంకా ఇతర బ్యారేజీలను నిర్మించుకున్నాం. అందుకే సర్ ఆర్థర్ కాటన్‌ను మహనీయుడిగా ప్రజలు స్మరించుకుని గౌరవిస్తున్నారు. ఒకప్పుడు గోదావరి తీరంలో ఆకలి బాధలకు తాళలేక కన్న పిల్లలను అమ్ముకున్న సంఘటనలున్నాయి. అలాంటిది ఇప్పుడు గోదావరి డెల్టాలో ఎటు చూసినా పచ్చటి పంట చేలు మనసును రంజింపజేస్తాయి. నదీ జలాలను అదుపుచేస్తే కలిగే ప్రయోజనాలు జన సామాన్యానికి తెలుసు కాబట్టే నీటి ప్రాజెక్టుల కోసం ఎన్నో ఉద్యమాలు చెలరేగుతున్నాయి. స్వతంత్రం తరువాత మన రాష్ట్రంలో వచ్చిన నాగర్జునసాగర్ ప్రాజెక్టును చూసినవారికి తెలుసు- పెద్ద ద్యాములు బీదరికం నిర్మూలన కోసం ఎంత అవసరమో, నిజానికి ఎత్తిపోతల పథకాలు, గొట్టపు బావులలాంటి చిన్న నీటి పథకాలకు కూడా పెద్ద ద్యాములే ఆధారం. నాగార్జున సాగర్ కాలువ చివరి భూముల కోసం లక్ష ఎకరాలకు పైగా చిన్న నీటి పథకాలు వచ్చాయి. పెద్ద ప్రాజెక్టు వల్ల నీరు నిలవ ఉంది, సాగులో ఆ నీరువృథాగా పోవటంతో ఎన్నో చిన్న నదులు, డ్రెయిన్లు పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. మళ్ళీ వాటి నుంచి నీటిని తోడి సాగుచేయటం సాధ్యమయింది. పెద్ద ప్రాజెక్టే లేనినాడు చిన్న నదులలో, మురుగు కాలువలలో చుక్క నీరుండదు. కాబట్టి మనకు పెద్ద ప్రాజెక్టులు, చిన్ననీటి పథకాలు- రెండూ అవసరం.

## నష్టానికి తగ్గ పరిహారం

ఇక పెద్ద జలాశయాలు నిర్మిస్తే నీటిముంపు ఎక్కువవుతుందని, అమూల్యమయిన వన సంపదలు మునిగిపోతాయని, ఎందరో నిర్వాసితులవుతారని ఆరోపణలున్నాయి. వాస్తవానికి నీటిముంపువల్ల పోయే చెట్లకంటే, నీటి కాలువలు రావటం వల్ల పెరిగే వృక్ష సంపద ఎన్నో రెట్లు ఎక్కువ ఉంటుంది. అలాగే ఓ పెద్ద జలాశయంలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని చిన్నచిన్న చెరువులలో నిల్వ చేయాలంటే అంతకు ఎన్నో రెట్ల విస్తీర్ణం అవసరం అవుతుంది. ఎందుకంటే పెద్దజలాశయాల లోతుచాలా ఎక్కువ. అందువల్ల ఒకే పరిమాణానికి నీరు ఆక్రమించే విస్తీర్ణం చాలా తక్కువ. చిన్న చెరువుల లోతు చాలా తక్కువగా ఉంటుంది. ఆ కారణంగా విస్తీర్ణం ఎంత పెరిగినా నీటి పరిమాణం చాలా తక్కువ ఉంటుంది. కాబట్టి చిన్న ప్రాజెక్టుల వల్ల నిజానికి ఎక్కువ భూమి పోతుంది; మరెన్నో రెట్ల జనాభా నిర్వాసితులవుతారు. కాస్తంత శాస్త్రీయంగా ఆలోచిస్తే వాస్తవాలు బోధపడతాయి. భారత్ వంటి బీద దేశంలో సహజ వనరుల్ని అందునా అపురూపమయిన నీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవటం బీదరిక నిర్మూలనకు అత్యవసరం. అందుకనే అమెరికా వంటి అత్యంత సంపన్నమయిన దేశాలలో, సహజ వనరులు పుష్కలంగా ఉన్న దేశాలలో కూడా చాలా పెద్ద నీటి ప్రాజెక్టులు కట్టుకున్నారు. మిసిసిపి లాంటి మహానదిలోంచి సముద్రంలోకి మామూలు సమయంలో చుక్క నీరు వృథాకాకుండా వినియోగించుకోగలుగుతున్నారు. చైనాలో అది వరకు వరదలకు, ఘోర నష్టాలకు కారణమయిన నదులను అదుపుచేసి జన జీవనాన్ని సంతోషమయం చేస్తున్నారు. యాంగ్‌జి నదిమీద 'త్రీగోర్జెస్' ప్రాజెక్టు పేరుతో ప్రపంచ చరిత్రలోనే అపురూపమయిన ద్యాములను, జలాశయాలను, రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నారు. సహజ వనరులను సద్వినియోగం చేయటం ఆధునిక ప్రపంచంలో ప్రతి సమాజానికి ప్రథమ బాధ్యత. అందుకోసం చేపట్టే పథకాల వల్ల కొందరు నిర్వాసితులు కావటం సహజం. వారికి పూర్తిగా పునరావాసాన్ని కల్పించటం, వారి జీవితం మునుపటి కంటే మెరుగ్గా ఉండేలా చేయటం సమాజం బాధ్యత. సమాజ అవసరం కొందరికి క్లేశం కలిగించడం సహజం. అందుకు తగిన పరిష్కారాలు సరయిన నష్టపరిహారం, ఆర్థిక సాయం, పూర్తి పునరావాసం మాత్రమే. ఓ రోడ్డు వెడల్పు చేయాలంటే కొంత పొలం పోవచ్చు, కొన్ని కట్టడాలు కూలవచ్చు. అందుకు తగ్గ పరిహారం చెల్లించాలి. అసలు ఆ నష్టాన్ని భరించరాదని, దానికి ఏ పరిహారం లేదని, రోడ్డు వేయటానికి వీలు లేదని భీష్మించుకు కూర్చుంటే పరిష్కారం సాధ్యపడదు. పెద్దనీటి ప్రాజెక్టులే అవసరం లేదని, ఏ ఒక్క వ్యక్తి తాను తరతరాలుగా నివసించిన ఇంటిని, భూమిని కోల్పోరాదని వాదిస్తే అది జాతి పాలిట శాపమవుతుంది. ప్రకృతి వనరుల సద్వినియోగం, నిర్వాసితుల పునరావాసం- రెండూ ఓ నాణానికి రెండు వైపులు. రెండింటినీ సమపాళ్ళలో నిర్వహించినప్పుడే జాతి సౌభాగ్యం, బీదరికం నిర్మూలన సాధ్యమవుతాయి.

**భవిష్యత్ భారతం వ్యాస సంపుటి నుండి**

**జనవరి 1, 2001**

★★★

# పెట్టుబడుల్ని ప్రోత్సహిస్తే ఉద్యోగాలు అవే వస్తాయ్

- ఎస్.ఎస్. తారాపోర్

కొత్త ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మంచి రోజులు వస్తాయన్న ఉల్లాసం ఉరకలేస్తోంది. అత్యుత్సాహపరులైన ఆర్థిక రంగ ప్రతినిధులు, వ్యాఖ్యాతలు రకరకాల విశ్లేషణలు చేస్తున్నారు. బీఎస్ఈ సెన్సెక్స్ ఇప్పుడున్న 25,000 స్థాయి నుంచి కొన్నేళ్లలోనే 60,000కు ఎగబాకుతుందని, 2025కల్లా భారత్ అగ్ర రాజ్యంగా మారుతుందని మార్కెట్ పండితులు ఢంకా బజాయిస్తున్నారు. ఆకాంక్షలు ఉండటంలో తప్పులేదు్ద అయితే అవి ఒక నిర్దిష్టమైన కార్యాచరణను సంతరించుకోవాలి. ఆశలు మిన్నంటినందువల్ల కనీసం కొన్ని లక్ష్యాలైనా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోపు నెరవేరాల్సిన అవసరం ఉంది. గత సోమవారం పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగం ఒక ముఖ్యమైన అడుగు. వచ్చే నెలలో కేంద్ర బడ్జెటు రాబోతోంది. అయితే ఇంత సందట్లోనూ.. మౌనంగా మిగిలిపోయే, ఆకాంక్షలను బయటకు చెప్పుకోలేకపోయే అణగారిన వర్గాల వారి ఆశ ఏదైనా ఫలిస్తుందా అనేదే ముఖ్యమైన అంశం.

**ద్రవ్యోల్బణ నియంత్రణ**

ద్రవ్యోల్బణ రేటును తగ్గించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ప్రసంగంలో ప్రస్తావించడం బాగుంది. అణగారిన వర్గాలను కాపాడాలంటే, వారిని కుంగదీసే ధరలను అడ్డుకోవాలి. ధరలపై వారు పోరాడలేరు. ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని రాష్ట్రపతి ప్రసంగం స్పష్టం చేసింది. మిగులు ఆహార నిల్వలను విడుదల చేయడం సులభమైన పనే. వెంటనే ఈ చర్యను చేపట్టాలి. తిండి గింజల కన్నా ఆహార పదార్థాల ధరలు మండిపోకుండా చూడగలగడమే అతి కష్టమైన కార్యం. ఇందుకోసం నిల్వ సదుపాయాలు, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలి. అక్రమ నిల్వలను నివారించాలి. నల్ల బజారు విక్రయాలను అడ్డుకోవాలి.

ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అంటూ ఒకటి ఉన్నప్పటికీ, పట్టణ పేదలు పీడీఎస్ సరఫరాలను అందుకోలేకపోతున్నారనేది అందరికీ తెలిసిందే. అవి తినడానికి అనువుగా లేకపోవడమో, లేదా అందుబాటులో ఉండకపోవడమో జరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సరఫరాల వైపు నుంచి తీసుకొనే చర్యలు ముఖ్యమైనవి. సాధారణ ద్రవ్యోల్బణాన్ని మాత్రం పటిష్ఠమైన ద్రవ్య-పరపతి విధానం ద్వారా కట్టడి చేయవచ్చు. కాబట్టి, ద్రవ్య-పరపతి విధానాన్ని సరళతరం చేయాలంటూ రిజర్వు బ్యాంకును ప్రభుత్వం నస పెట్టకూడదు.

**తాగు నీరు:** దేశంలోని ఎన్నో ప్రాంతాలు కరవు కాలాల్లో గుక్కెడు తాగు నీటికైనా నోచుకోకుండా చెప్పనలవి కాని అవస్థలు పడుతున్నాయి. వర్షపాతం అధ్వాన్న స్థితికి చేరినా, ఎల్ నినో ప్రభావం ధాన్యం దిగుబడులపై పడినా.. మన ప్రభుత్వ రంగంలో మిగులు నిల్వల అండతో ఈ సమస్యల నుంచి సులభంగానే గట్టెక్కొచ్చు. అయితే వచ్చే సంవత్సరం వేసవిలో చాలామంది ప్రజలు దాహార్తికి లోనవ్వొచ్చు. అప్పుడు ఎదురయ్యేదే అసలు పరీక్ష. దీన్ని పరిష్కరించడానికి సర్కారు ముందుగానే సన్నద్ధం కావాలి.

**ఉపాధి కల్పన:** ఏటా ఎంతోమంది ఉద్యోగ విపణిలోకి ప్రవేశిస్తున్నారు. తగినన్ని కొలువులు సృష్టించడమూ పెద్ద సవాలే. ఒక్కరు చేసే పనిని ముగ్గురికి అప్పగించే పద్ధతి కన్నా కట్టుదిట్టమైన ఉపాధి అవకాశాలు సృష్టించడానికి ప్రాధాన్యమివ్వాలి. భారత్‌లో మానవ వనరులకు లోటులేదు్ద లేనిదల్లా పెట్టుబడులే. శ్రమ శక్తి విలువను గత హయాముల్లో గుర్తించకపోవడంతోనే వచ్చింది చిక్కు. పెట్టుబడులకు ప్రోత్సాహకరమైన వాతావరణమే ఉండడం లేదు. ఈ పని చేయనంతకాలం ఉద్యోగాల కల్పన అనేది మనల్ని వెంటబడి తరుముతూనే ఉంటుంది.

**చౌక గృహాలు, కొత్త నగరాలు:**"ప్రపంచ శ్రేణి" సదుపాయాలతో అలరారే 100 నగరాలను ఆవిష్కరిస్తామని చెబుతున్నారు. దానికి బదులు వచ్చే 20 ఏళ్లలో 20 కొత్త నగరాలను నిర్మించడం మంచిది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 75వ ఏటికల్లా (2022కల్లా) ప్రతి కుటుంబానికి మంచినీరు, మరుగుదొడ్డి, కరెంటున్న పక్కాఇల్లు దక్కాలనే లక్ష్యాన్ని సాధించాలి.

(తరువాయి.......23వ పేజీలో)

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు

- ▲ మంత్రులుగా మరో 19 మంది ప్రమాణం
- ▲ భాజపా నుంచి ఇద్దరికి అవకాశం
- ▲ మంత్రివర్గంలో మహిళలు ముగ్గురు
- ▲ రుణమాఫీ సహా ఐదు హామీలపై బాబు సంతకాలు
- ▲ కూలీ నెంబర్ వన్‌గా పని చేస్తానని ప్రకటన
- ▲ రాజధానికి తలా ఒక ఇటుక ఇవ్వాలని అభ్యర్థన
- ▲ సమైక్యాంధ్ర ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత హామీ
- ▲ అద్వానీ, రాజ్‌నాథ్ సహా ఎన్‌డీఏ దిగ్గజాలు హాజరు



రుణమాఫీ దస్త్రంపై సంతకం చేస్తున్న చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రిగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అశేష జనవాహిని మధ్య, జాతీయ రాజకీయ దిగ్గజాల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జూన్8న నరసింహన్ సరిగ్గా 7.27 గంటలకు ఆయనతో పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు కాకుండా మరో 19 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ చంద్రబాబు భాజపా నుంచి ఇద్దరికి తన మంత్రివర్గంలో చోటిచ్చారు. చంద్రబాబు తర్వాత సీనియర్ నేత కె.ఈ.కృష్ణమూర్తికి ప్రమాణ స్వీకారం చేసే అవకాశం లభించింది. తరువాత వరుసగా యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, సిహెచ్.అయ్యన్నపాత్రుడు, బి.గోపాలకృష్ణారెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి.నారాయణ, పరిటాల సునీత, ప్రత్తిపాటి పుల్లారావు, కామినేని శ్రీనివాస్, గంటా శ్రీనివాసరావు, పల్లె రఘునాథరెడ్డి, పీతల సుజాత, కింజరాపు అచ్చంనాయుడు, శిద్దా రాఘవరావు, కిమిడి మృణాళిని, కొల్లు రవీంద్ర, రావెల



**గవర్నర్ నరసింహన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల గ్రూప్ ఫొటో**

కిషోర్‌బాబు, పైడికొండల మాణిక్యాలరావు ప్రమాణం చేశారు. యనమల, కామినేని శ్రీనివాస్ ఆంగ్లంలో ప్రమాణం చేయగా, మిగిలిన అందరూ తెలుగులో చేశారు. చంద్రబాబు సహా మంత్రులంతా దైవసాక్షిగా ప్రమాణం చేశారు. నలభై నిమిషాల పాటు సాగిన ఈ కార్యక్రమం అనంతరం కొత్త మంత్రివర్గంతో గవర్నర్ ఫోటో దిగారు. మంత్రుల్లో ఇద్దరు– కామినేని శ్రీనివాస్, మాణిక్యలరావు– భాజపాకు చెందిన ఎమ్మెల్యేలు. ఏ సభలోనూ ప్రాతినిధ్యం లేని నారాయణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి.నారాయణకు కూడా మంత్రిగా అవకాశం ఇచ్చారు. మంత్రుల్లో యనమల ఒక్కరే ఎమ్మెల్సీ. ముగ్గురు మహిళలకు అవకాశం దక్కింది. ప్రమాణ స్వీకారం ముగియగానే వేదిక బహిరంగ సభగా మారిపోయింది. అద్వానీ, రాజ్‌నాథ్‌సింగ్, తదితర ప్రముఖుల ప్రసంగాల అనంతరం చంద్రబాబు గళం విప్పారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు గురించి తన కలలను ఆవిష్కరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో మొదటి కూలీగా తానే ఉంటానని, ఈ యజ్ఞంలో ప్రజల ఆశీస్సులు, సహకారం కావాలని అభ్యర్థించారు. ఈ అవకాశాన్నిచ్చిన ప్రజానీకానికి పాదాభివందనాలు ప్రకటించారు. రాజధాని నిర్మాణంలో తలా ఒక ఇటుక అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన ఎన్నికల హామీల్లోని ఐదు ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ వాటికి సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేశారు.

1) రైతు, డ్వాక్రా, చేనేత రుణాల మాఫీకి సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశారు. "విధివిధానాల రూప కల్పనకు కమిటీ వేసి, పక్షం రోజుల్లో ప్రాథమిక, 45 రోజుల్లో పూర్తి స్థాయి నివేదిక తెప్పించుకుంటాం. రైతులకు న్యాయం చేస్తాం. ఈలోగా రైతులకు ఖరీఫ్ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం" అని ప్రకటించారు.
2) వృద్ధులు, వితంతువు పింఛను వెయ్యి రూపాయలకు, వికలాంగుల పింఛను రూ.1,500కు పెంచారు. అక్టోబరు 2న గాంధీ జయంతి నుంచి అమలు చేస్తామన్నారు.
3) గ్రామీణ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించే ఎన్టీఆర్ సుజల పథకానికి సంబంధించి మూడో సంతకం చేశారు. ఈ పథకం కింద రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ అందిస్తారు.
4) మద్యం వ్యసనం.. భూతంగా మారడానికి కారణమైన గొలుసు దుకాణాలను పూర్తిగా రద్దుచేస్తూ నాలుగో సంతకం చేశారు.
5) ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 నుంచి 60 సంవత్సరాలకు పెంచుతూ ఐదో సంతకం చేశారు.

అదే సమయంలో నిరుద్యోగులకు ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో పూర్తిస్థాయిలో ఉపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. సమైక్య రాష్ట్రం కోసం ఉద్యమించిన వారిపై పెట్టిన కేసులు ఎత్తివేస్తామని సభాముఖంగా ప్రకటించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం హైదరాబాద్‌లో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే చేస్తానని తిరుపతి ఎన్నికల సభలోనే మోడీకి చెప్పానని, దాని ప్రకారమే చేశానని చంద్రబాబు వెల్లడించారు. తిరుపతిలో శాసన సభాపక్ష సమావేశం, హైదరాబాద్‌లో మహానాడు నిర్వహించామని, తొలి మంత్రివర్గ సమావేశం విశాఖపట్నంలో పెట్టబోతున్నామని వెల్లడించారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఎన్‌డీఏ అతిరథ మహారథులు హాజరయ్యారు. కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి ఎం.వెంకయ్య నాయుడు స్వయంగా వ్యాఖ్యాతగా, అనువాదకుడిగా వ్యవహరించారు. భాజపా అగ్రనేతలు, ఎన్డీయే నేతలు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ఎంపీలను పేరు పేరునా సభకు పరిచయం చేశారు. భాజపా అగ్రనేత అద్వానీ, కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ముఖ్యమంత్రులు ప్రకాశ్ సింగ్ బాదల్ (పంజాబ్), వసుంధర రాజే సింధియా (రాజస్థాన్), రమణ్‌సింగ్(ఛత్తీస్‌గఢ్), మనోహర్ పారికర్(గోవా), ఆనందిబెన్ పటేల్ (గుజరాత్), జలింగ్(నాగాలాండ్), పంజాబ్ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌బీర్‌సింగ్ బాదల్, భాజపా సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి, శివసేన అధినేత ఉద్ధవ్ థాకరే, కేంద్ర మంత్రులు– అనంత్ కుమార్, అశోక్ గజపతి రాజు, కల్‌రాజ్ మిశ్రా, హర్షవర్ధన్, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, ప్రకాశ్ జవదేకర్, ఎండీఎంకే నేత వైగో, రాజ్యసభ వైస్ ఛైర్మన్ పీజే కురియన్, అన్నాడీఎంకే మంత్రులు ఆర్.వైద్యలింగం, బాబ్జి, ఐఎన్ఎల్‌డీ నేత అభయ్ చౌతాలా, అకాళీదళ్ నేత నరేష్ గుజ్రాల్, భాజపా ఎంపీ విజయ్ గోయల్, సీపీఐ నేత కె.నారాయణ, ఆధ్యాత్మిక వేత్త రవి శంకర్, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బాలీవుడ్ హీరో వివేక్ ఒబెరాయ్‌లను వెంకయ్య సభకు పరిచయం చేశారు. ●

# చంద్రబాబు మంత్రిమండలి విశేషాలు

▲ ఉప ముఖ్యమంత్రులకు హోం, రెవిన్యూ

▲ యనమలకు ఆర్థికం, శాసనసభా వ్యవహారాలు

▲ విద్యాశాఖ ఇకపై మానవవనరుల అభివృద్ధి

▲ శాసనసభ సమావేశాల అనంతరం మంత్రివర్గ విస్తరణ?

మంత్రివర్గ సహచరుల ఎంపికలో వైవిధ్యం ప్రదర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి శాఖల కేటాయింపులోనూ భిన్నంగా వ్యవహరించారు. నూతన ఆంధ్రప్రదేశ్‌లో మంత్రుల సంఖ్య 26కే పరిమితం కావటం, మొదటి దశలో 19 మందినే తీసుకోవటంతో... దాదాపు మంత్రులందరికీ కీలక శాఖలు లభించాయి. సీనియర్లు, జూనియర్లనే తేడా లేకుండా అందరికీ ప్రాధాన్యమున్నవి కేటాయించారు. శాసనసభ సమావేశాల అనంతరం జరపనున్న విస్తరణ కోసం కొన్ని శాఖల్ని చంద్రబాబు తనవద్దే అట్టిపెట్టుకున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చినట్లుగానే కాపుల్లో నిమ్మకాయల చినరాజప్పకి, బీసీల్లో కె.ఇ.కృష్ణమూర్తికి ఉప ముఖ్యమంత్రి స్థాయి కల్పించారు. సాధారణంగా ఇలా ఉప ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసినప్పుడు అంతగా ప్రాధాన్యంలేని శాఖలు ఇస్తుండటం పరిపాటి. చంద్రబాబు మాత్రం అత్యంత కీలకమైనవే కేటాయించారు. హోం శాఖతోపాటు విపత్తుల నిర్వహణ బాధ్యతలు చినరాజప్పకి, రెవెన్యూతోపాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు కృష్ణమూర్తికి అప్పగించారు. ఇంత ప్రాధాన్యమున్నవి లభిస్తాయని వారు కూడా వూహించలేదు. వ్యవసాయశాఖ ఇస్తారన్న ప్రచారం రావటంతో అది తప్ప ఏదైనా ఫర్వాలేదన్న రీతిలో కృష్ణమూర్తి తన అభిప్రాయాన్ని చంద్రబాబుకి చెప్పారు. తరచూ తుపాన్లు, వరదలతో అతలాకుతలమయ్యే ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన చినరాజప్పకి విపత్తుల నిర్వహణ బాధ్యత అప్పగించటం గమనార్హం. తనకు అత్యంత సన్నిహితుడైన యనమల రామకృష్ణుడికి ఆర్థికశాఖతోపాటు అనుబంధంగా ప్రణాళిక, ఆదాయ వనరుల సమీకరణలో అత్యంత కీలకమైన వాణిజ్య పన్నులశాఖను, ఆయనకు అనుభవమున్న శాసనసభ వ్యవహారాలశాఖనూ కేటాయించారు. ఆ జిల్లాకు చెందిన చినరాజప్పకి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చినా యనమలకి ఏమాత్రం ప్రాధాన్యం తగ్గకుండా శాఖలు కేటాయించారన్న భావన వ్యక్తమవుతోంది. వ్యవసాయానికి అనుబంధ రంగాలన్నింటినీ కలిపేసి భారీశాఖగా మార్చి ప్రత్తిపాటి పుల్లారావుకి, విద్యశాఖలోని ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, సాంకేతిక వంటి విభాగాలన్నింటినీ కలిపేసి కేంద్రంలో మాదిరిగా మానవ వనరుల అభివృద్ధిశాఖ పేరుతో గంటా శ్రీనివాసరావుకి అప్పగించారు. ఈ రెండింటికీ ప్రభుత్వం కీలక ప్రాధాన్యమివ్వబోతోంది. కృష్ణా డెల్టాకి కేంద్ర స్థానమైన కృష్ణా జిల్లాకు చెందిన దేవినేని ఉమామహేశ్వరరావుకి కీలకమైన నీటిపారుదలశాఖ అప్పగించారు. అనంతపురం జిల్లాలో హిందూపురం సమీపంలో బెంగళూరు విమానాశ్రయానికి దగ్గరగా శాటిలైట్ టౌన్‌షిప్‌తోపాటు ఐటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో ఆ జిల్లాకు చెందిన రఘునాథరెడ్డికి ఐటీతోపాటు పౌరసంబంధాలు కేటాయించారు. జిల్లాలో మైనారిటీలు అధిక సంఖ్యలోనే ఉన్నారు. గల్ఫ్‌లోను ఈ జిల్లాకు చెందిన వారు అధిక సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మైనారిటీ సంక్షేమంతోపాటు ఎన్ఆర్ఐ వ్యవహారాలను రఘునాథ్‌రెడ్డికే అప్పగించారు. మత్స్యకార వర్గానికి చెందిన యువకుడు కొల్లు రవీంద్రకి కీలకమైన ఆబ్కారీతోపాటు చేనేత, జౌళి, బీసీ సంక్షేమశాఖను కేటాయించటం విశేషం. ఎస్సీ వర్గానికి చెందిన పీతల సుజాతకి గనులు, భూగర్భశాఖతోసహా మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమశాఖల్ని అప్పగించారు. ఇటీవలి కాలంలో ఎర్రచందనం అక్రమ రవాణా రాష్ట్రంలో అతిపెద్ద సమస్యగా మారింది. దీనికి చిత్తూరు జిల్లా కేంద్ర స్థానంగా మారింది. మాఫియా బృందాల దృష్టి దీనిపై పడింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. దీనిని మరింతగా నిరోధించేందుకు వీలుగా చిత్తూరు జిల్లాకు చెందిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డికి అటవీశాఖ కేటాయించారు. భాజపాకి చెందిన కామినేని శ్రీనివాస్‌కి వైద్య, ఆరోగ్యంలోని అన్ని విభాగాలనూ అప్పగించారు. ఇది కూడా పెద్దశాఖ. మరో మంత్రి మాణిక్యాలరావుకి దేవాదాయశాఖ ఇచ్చారు. జిల్లాల వారీగా చూస్తే తూర్పు గోదావరి, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు, కర్నూలు, ప్రకాశం జిల్లాలకు దక్కిన శాఖలు బాగా కీలకమైనవన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో మంత్రులు - శాఖలు

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు :**

సాధారణ పరిపాలన, న్యాయం, విద్యుత్, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, పరిశ్రమలు, వాణిజ్యం, ప్రభుత్వ రంగ సంస్థలు, సినిమాటోగ్రఫీ, పర్యాటకం. మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు.

**ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి:**

రెవెన్యూ, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు

**ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప:**

హోం, విపత్తుల నిర్వహణ

**యనమల రామకృష్ణుడు:**

ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాలు

**సీహెచ్ అయ్యన్నపాత్రుడు:**

పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, ఎన్ఆర్ఈజీఎస్ (ఉపాధి హామీ)

**బొజ్జల గోపాలకృష్ణారెడ్డి:**

సహకారం, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతికం

**దేవినేని ఉమామహేశ్వరరావు:**

నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, జలవనరుల నిర్వహణ

**పి.నారాయణ :**

పురపాలక, పట్టణాభివృద్ధి, పట్టణ నీటిసరఫరా, పట్టణ ప్రణాళిక

**పరిటాల సునీత :**

ఆహారం, పౌరసరఫరాలు, ధరల సమీక్ష, వినియోగదారుల వ్యవహారాలు

**ప్రత్తిపాటి పుల్లారావు :**

వ్యవసాయం, మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ, అగ్రి ప్రాసెసింగ్

**కామినేని శ్రీనివాస్ :**

వైద్య, ఆరోగ్యం, వైద్య విద్య

**గంటా శ్రీనివాసరావు :**

మానవ వనరుల అభివృద్ధి(ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, సాంకేతిక విద్య)

**పల్లె రఘునాథరెడ్డి :**

పౌరసంబంధాలు-సమాచార శాఖ, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్ఆర్ఐ సంబంధాలు, తెలుగు భాష, సంస్కృతి, మైనార్టీ సంక్షేమం, అభివృద్ధి

**పీతల సుజాత :**

గనులు-భూగర్భం, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, వయో వృద్ధుల సంక్షేమం

**అచ్చెన్నాయుడు :**

కార్మిక, ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజన వ్యవహారాలు, క్రీడలు, నైపుణ్యం అభివృద్ధి

**శిద్దా రాఘవరావు :**

రవాణా, రహదారులు-భవనాలు

**కిమిడి మృణాళిని :**

గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుద్ధ్యం

**కొల్లు రవీంద్ర :**

ఆబ్కారీ, బీసీ సంక్షేమం-సాధికారత, చేనేత

**రావెల కిషోర్‌బాబు :**

సాంఘిక సంక్షేమం-సాధికారత, గిరిజన సంక్షేమం-సాధికారత

**పైడికొండల మాణిక్యాలరావు :**

దేవాదాయం

# తెలంగాణ రాష్ట్రంలో అవినీతిరహిత పారదర్శక పాలన

## ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం

- ▲ అభివృద్ధి లక్ష్యం.. సంక్షేమం బాధ్యత
- ▲ అమరవీరుల కుటుంబాలకు అండ
- ▲ లక్షలోపు పంట రుణాల మాఫీ
- ▲ ఎస్టీలు, ముస్లింలకు 12% రిజర్వేషన్లు
- ▲ ఇక్కడి నివాసితులందరూ సమానమే
- ▲ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య
- ▲ పేదలకు రెండు పడకగదుల ఇల్లు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గవర్నర్ ఈ.ఎస్.ఎల్.నరసింహన్ ప్రకటించారు. వ్యవసాయం, సాగునీటికి పెద్దపీట వేస్తూ, పారిశ్రామిక అభివృద్ధిని నూతన, పారదర్శక విధానాలతో కొత్త పుంతలు తొక్కిస్తామన్నారు. అమరవీరుల త్యాగఫలంగానే తెలంగాణ సిద్ధించిందన్నారు. తెలంగాణ బిడ్డల బలిదానాలకు ఎవరూ విలువ కట్టలేరని, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటునందిస్తుందన్నారు. రాజకీయంగా, పరిపాలనాపరంగా అవినీతిరహిత పాలన తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతి రైతుకూ లక్ష రూపాయల వరకూ పంట రుణమాఫీని అమలు చేస్తామన్నారు. తెలంగాణ తొలి అసెంబ్లీ సమావేశాల్లో బుధవారం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. శాసనసభ సభాపతి ఎస్.మధుసూదనాచారి, శాసనమండలి అధ్యక్షుడు నేతి విద్యాసాగర్, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు గవర్నర్‌కు స్వాగతం పలికి శాసనసభలోకి ఆహ్వానించారు. సుమారు 21 నిమిషాలపాటు సాగిన గవర్నర్ ప్రసంగంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ గమనాన్ని చాటి చెప్పారు. దశాబ్దాల అవిశ్రాంత కృషి, ఉద్యమాల ఫలితంగా కోట్లాది మంది తెలంగాణ ప్రజల కలలు సాకారమయ్యాయన్నారు. సుదీర్ఘ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వందలాది మంది యువత బలిదానాలను ప్రభుత్వం మరచిపోదన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి, శాంతిభద్రతలపరంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఎటువంటి పక్షపాతం లేకుండా తెలంగాణలోని నివాసితులందరినీ ప్రభుత్వం సమానంగా ఆదరిస్తుందని స్పష్టం చేశారు. ఎస్టీలకు ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ముస్లింలకూ 12 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. రాజకీయ అవినీతి.. పాలనా పద్ధతిని, ఆర్థిక వ్యవస్థను నాశనం



చేస్తుందన్నారు. దీన్ని నిర్మూలించి అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అవకాశం ఇస్తే మహిళలు ఎంతటి ఘనవిజయాలనైనా సొంతం చేసుకుంటారని పేర్కొంటూ ఎవరెస్టును అధిరోహించిన మలావత్ పూర్ణను ఉదహరించారు. గవర్నర్ ప్రసంగంలోని ముఖ్యాంశాలివీ..

- ■ ప్రతి అమరువీరుడి కుటుంబానికి రూ.10 లక్షలు, అర్హత గల ఒకరికి ప్రభుత్వోద్యోగం, అవసరమైనవారికి ఇల్లు, కుటుంబాలకు ఉచిత విద్య, అరోగ్య రక్షణ, వ్యవసాయ రంగంలోని వారికి వ్యవసాయ భూమి.
- ■ వచ్చే ఐదేళ్లలో ఎస్సీల సంక్షేమానికి రూ.50 వేల కోట్ల కేటాయింపు. ఇందులో ఒక్క రూపాయి కూడా పక్కదారి పట్టకుండా చర్యలు.
- ■ ఎస్టీలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 12 శాతం రిజర్వేషన్లు. కైతీ లంబాడాలకు, వాల్మీకి బోయలకు ఎస్టీ హోదా కల్పించేందుకు చర్యలు. మైదాన ప్రాంత ఎస్టీల కోసం ఐటీడీఏ ఏర్పాటు డిమాండ్‌పై సముచిత నిర్ణయం.
- ■ లంబాడా తండాలు, ఆదివాసీ గూడేలను పంచాయతీలుగా ఏర్పాటు. వీలైనంత త్వరగా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- ■ మైనార్టీల అభివృద్ధికి ఏడాదికి రూ.వెయ్యి కోట్ల బడ్జెట్.
- ■ వికలాంగులకు రూ.1,500 పింఛను, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.1,000 పింఛను.

- పేదల కోసం రూ.3 లక్షలతో రెండు పడక గదులు, హాలు, వంటగది, ప్రత్యేక స్నాన, మరుగుదొడ్డి సదుపాయంతో ఇల్లు.
- కేజీ నుంచి పీజీ వరకూ ఆంగ్ల మాధ్యమంలో సీబీఎస్ఈ సిలబస్‌తో ఉచిత విద్య.
- రూ.10 కోట్లతో జర్నలిస్టుల కోసం సంక్షేమనిధి ఏర్పాటు.
- రూ.100 కోట్లతో న్యాయవాదుల కోసం సంక్షేమనిధి.
- ఆర్టీసీ, సింగరేణి కార్మికులు, నిర్మాణ రంగంలోని కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో లబ్ధి కల్పించడం.
- ఆటోలకు పన్ను మినహాయింపు, ఆటో డ్రైవర్లు, నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాద బీమా.
- మధ్య ప్రాచ్య, ఉత్తర ఆఫ్రికా దేశాలకు వలస వెళ్లిన యువత ఇబ్బందుల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు.
- గల్ఫ్ ప్రాంతంలోని కార్మికుల సంక్షేమం, పునరావాసానికి ప్రత్యేక ప్రణాళిక.
- మహిళా చట్టాలు పటిష్ఠంగా అమలు.
- వ్యవసాయ, విద్యుత్తు రంగాల సత్వర పురోగతికి ప్రత్యేక శ్రద్ధ.
- వ్యవసాయ ట్రాక్టర్లు, ట్రాలీలకు పన్ను మినహాయింపు. విత్తనాలు, ఎరువులు, క్షేత్ర యాంత్రీకరణ కోసం పెట్టుబడి రాయితీ.
- వ్యవసాయ పరికరాలకు రాయితీ, గ్రీన్‌హౌస్ సాగు పద్ధతులు అనుసరించే రైతులకు సబ్సిడీ. ఎరువులు నల్లబజారుకు తరలిపోకుండా చర్యలు.
- వ్యవసాయ పరిశోధన, అభివృద్ధి కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- భారత విత్తన భాండాగారంగా తెలంగాణను మార్చేందుకు ప్రత్యేక చర్యలు.
- నిజామాబాద్‌లో చెరకు పరిశోధన కేంద్రం, ఇదే జిల్లాలోని మోతెలో పసుపు పరిశోధన కేంద్రం ఏర్పాటు.
- ప్రత్యేక ఉద్యాన విశ్వవిద్యాలయం ఏర్పాటు.
- పౌల్ట్రీ పరిశ్రమను మరింత ప్రోత్సహించేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, రైతులకు ప్రోత్సాహకాలు.
- పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి.
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం కృషి.
- వ్యవసాయంపై ఆధారపడిన ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు.
- పాలమూరు ఎత్తిపోతల పథకంతో పాటు జూరాల-పాకాల మధ్య గ్రావిటీ ద్వారా ప్రవహించే నీటితో సాగునీటి పథకానికి సర్వే.
- గొలుసుకట్ట చెరువులు, కుంటల పునరుద్ధరణ.
- విద్యుత్తు లోటును అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు. ప్రైవేటు రంగంలో అదనంగా జెన్‌కో ద్వారా ఆరు వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదన.
- ఛత్తీస్‌గఢ్ నుంచి కొనుగోలు చేసే విద్యుత్తు సరఫరాకు యుద్ధప్రాతిపదికన అవసరమైన గ్రిడ్ లైన్లు, పంపిణీ నెట్‌వర్క్ ఏర్పాటు.
- అన్ని జిల్లాల్లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ఏర్పాటు. అన్ని ప్రైమరీ, సెకండరీ స్థాయి ఆస్పత్రుల్లో తగినన్ని పడకల సామర్థ్యం.
- 108, 104 సర్వీసులను పటిష్ఠపరచడం.
- ఆర్థిక వ్యవస్థకు పరిపుష్టిని ఇచ్చే ఉత్తమ పారిశ్రామిక విధానం. సింగిల్ విండో క్లియరెన్స్ విధానం అందుబాటులోకి.
- అవినీతిరహితంగా, సామర్థ్యం గల పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు. ఇందుకోసం ముఖ్యమంత్రి కార్యాలయానికి అనుబంధంగా ప్రత్యేక విభాగం ఏర్పాటు.
- వరంగల్, సిరిసిల్లలను అభివృద్ధి చెందే చేనేత పారిశ్రామిక కేంద్రంగా మార్చడం. హైదరాబాద్, వరంగల్ మధ్య పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు.
- కాజీపేట వద్ద రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రైల్వే మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు.
- ఫార్మా రంగంలో పెట్టుబడులు ఆకర్షించడానికి ఫార్మానగరాన్ని శాటిలైట్ టౌన్‌షిప్‌లలో ఒకటిగా అభివృద్ధిపరచి పూర్తి కాలుష్య నిర్వహణ ఉండేలా ప్రభుత్వం నిర్వహించే వ్యర్థాల శుద్ధిసేవలు.
- క్షేత్ర స్థాయిలో మెరుగైన పరిపాలన కోసం ఎమ్మెల్యేలు, ఎంపీలకు నియోజకవర్గాల్లో శాశ్వత కార్యాలయ, నివాసాల నిర్మాణం.
- వివిధ రంగాల నిపుణులతో రాష్ట్ర స్థాయి సలహామండలి ఏర్పాటు.
- గంగా-జమున సంగమం వంటి సంస్కృతి తెలంగాణది. విలక్షణమైన బ్రాండ్ ఇమేజ్‌తో ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం.. ●

# ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక కేటగిరీ హోదా కల్పించటాన్ని స్వాగతిస్తున్నాం, కానీ అది చాలదు: జేపీ

విభజన నేపథ్యంలో అవశేష ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక ప్రతిపత్తి హోదా ఇవ్వటంపై మాజీ ప్రధానమంత్రి డా॥ మన్మోహన్ సింగ్ పార్లమెంటులో ఇచ్చిన హామీని కేంద్రప్రభుత్వం, ప్రణాళికా సంఘం నెరవేర్చటంపై లోక్‌సత్తా పార్టీ సంతృప్తిని వ్యక్తం చేసింది.

ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక కేటగిరీ హోదా కేటాయింపును ప్రతిపాదించింది లోక్‌సత్తాయేనని పార్టీ జాతీయ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ గుర్తుచేశారు. హైదరాబాద్ మహానగరం ఆదాయాన్ని కోల్పోవటంతో అవశేష ఆంధ్రప్రదేశ్ ప్రస్థానం భారీ ఆర్థిక లోటుతో ప్రారంభమవుతుందని, ఈ నేపథ్యంలోనే లోక్‌సత్తా జనవరి 18, 2014న అసెంబ్లీలో ఈ ప్రతిపాదన చేసిందని అన్నారు. పరిశ్రమలు, వ్యాపారాలు ఎక్కువశాతం హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై ఉన్నాయన్నారు. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి జరగాలంటే, ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి వాటితో సమానంగా కార్పొరేట్ ఆదాయపు పన్ను, ఎక్సయిజ్ పన్ను మినహాయింపుల్ని వర్తింపచేయాలన్నారు. మౌలిక వసతుల మెరుగుదలకు, పేదరికాన్ని అధిగమించటానికి వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ వంటి ప్రాంతాలకు ప్రత్యేక సాయం అందించాలన్నారు.

అయితే, పరిశేష ఆంధ్రప్రదేశ్‌కి కేవలం ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా ఇచ్చినంత మాత్రాన సరిపోదని జేపీ అన్నారు. పదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ లోటుని కేంద్రప్రభుత్వమే భరించాలన్నారు. ఐదేళ్లకే పరిమితంకాకుండా వచ్చే పదేళ్లపాటు నెలకొల్పే కొత్త పరిశ్రమలన్నిటికీ పన్ను రాయితీల్ని కల్పించాలని, వాటికి ఈ మినహాయింపుల్ని 20 ఏళ్ల పాటు కొనసాగించాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడుతున్న కొత్త ప్రభుత్వం మౌలిక వసతుల్ని పెంచి పెట్టుబడుల్ని ఆకర్షించాలని, ఉత్పాదకతను పెంచే కార్యక్రమాల్ని చేపట్టాలని జేపీ కోరారు. విలువైన వనరుల్ని అనుత్పాదక, తాత్కాలిక కార్యక్రమాలకు, పథకాలకు పందేరం చేస్తే యువతకు మెరుగైన భవిష్యత్తును నిర్మించే సువర్ణావకాశాన్ని రాష్ట్రం జారవిడుచుకున్నట్టవుతుందని జయప్రకాష్ నారాయణ్ ఒక ప్రకటనలో అన్నారు. ▲

(16వ పేజీ తరువాయి....)

**పేదరిక నిర్మూలన:** "నా ప్రభుత్వం కేవలం" పేదరిక నిర్మూలన చర్యల "తోనే సంతృప్తి చెందదు. పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడానికే కట్టుబడి ఉంద"ని రాష్ట్రపతి ప్రసంగం ద్వారా మోడీ సర్కారు పిలుపునిచ్చింది. ఇక్కడే ఉంది తిరకాసు. వృద్ధి రేటును వేగిరపరచాలంటే మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. జనాభాలో ఒక వర్గం అధిక వేగంతో నడిచే రైళ్లు కావాలని కోరుకుంటుంది. ఇంకా సరకు రవాణా మార్గాలు, జాతీయ రహదారులు, విమానాశ్రయాలు, ఓడరేవులు- ఇవన్నీ కూడా అవసరమే. వీటి కోసం ప్రభుత్వం భారీ నిధులను కేటాయించే ప్రయత్నాలు చేస్తూ, మరోపక్క ద్రవ్య లోటును కుదించడానికీ కృషి చేయాలి. ఈ క్రమంలో విద్య, వైద్యం, తదితర సామాజిక మౌలిక సౌకర్యాలపై పెట్టాల్సిన ఖర్చును మౌలిక సదుపాయాల కల్పనకు మళ్లించాల్సిన స్థితి తలెత్తుతుంది. సామాజిక మౌలిక సౌకర్యాలకు నిధుల కేటాయింపు జరిపే యత్నాలను అనుత్పాదక అంశాలుగా గగ్గోలు పెట్టడం దురదృష్టకరం. పేదరికాన్ని నిర్మూలించడమనే లక్ష్యం ఉదాత్తమైంది. దీనిని ప్రభుత్వం అనుసరించాల్సిందే. కానీ అంతకన్నా ముందు- భారత్ ధనస్వామ్య వ్యవస్థ నుంచి సమాన న్యాయం చేయడానికి దీక్షాబద్ధురాలైన సమాజంగా మార్పు చెందాలి. ▲

# నిర్మాణాత్మక ప్రతిపక్షంగా లోక్‌సత్తా పార్టీ

**2014 జూన్ 12వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఆమోదించిన రాజకీయ తీర్మానం**



సమావేశంలో పాల్గొన్న లోక్‌సత్తా నేతలు డి.వి.వి.యస్. వర్మ, కటారి శ్రీనివాసరావు తదితరులు

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారాన్ని అందిస్తూ ప్రతిపక్షంగా వ్యవహరించాలని లోక్‌సత్తా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో-ఆర్డినేషన్ కమిటీ తీర్మానించింది.

తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడిన నేపథ్యంలో ఇరుప్రాంతాల ప్రజల మధ్య విద్వేషాలకు తావు లేకుండా విభజన ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలపై బహిరంగ ప్రకటనలకు స్వస్తి చెప్పి సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోడానికి తగిన ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించింది. పోలవరం ముంపు గ్రామాలపై తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.

ఆర్థిక లోటుతో ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించడానికి సుపరిపాలన, ఆర్థిక క్రమశిక్షణ, అభివృద్ధి, పాలనలో పూర్తి వికేంద్రీకరణ పాటించాలని అందుకోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం చేపట్టే చర్యలకు లోక్‌సత్తా పార్టీ తన పూర్తి సహకారాన్ని అందిస్తుందని ప్రకటించింది.

- సుపరిపాలనలో భాగంగా పాలనలో అవినీతిని, రాజకీయ అవినీతిని తొలగించటానికి తక్షణం రాష్ట్రంలో కొత్త లోకాయుక్త చట్టాన్ని తీసుకునిరావాలని, అవినీతిపరుల భరతం పట్టే సత్తా గల లోకాయుక్తను ఏర్పాటు చెయ్యాలని లోక్‌సత్తా డిమాండ్ చేస్తున్నది.
- అవినీతి లేకుండా పౌరసేవలు అందించడానికి, పాలనలో జవాబుదారీతనానికి పౌరసేవల హక్కు చట్టం ద్వారా సిటిజన్స్ ఛార్టర్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేసింది. అవినీతి అంతానికి పారదర్శకమైన పాలన కోసం సమాచార హక్కు చట్టాన్ని అమలు చెయ్యాలని కోరింది.
- రాష్ట్ర రాజధాని చుట్టూ ఊహాస్వర్గాలు సృష్టించకుండా వికేంద్రీకరణ ప్రాతిపదికగా అభివృద్ధి, పాలనాయంత్రాంగం వుండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. నాలుగైదు మెగాసిటీలను,అన్ని కార్పొరేషన్లను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రతిపైసా విద్యుత్ సరఫరా, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల విస్తరణకు వెచ్చించాలని అప్పుడే ఆంధ్రప్రదేశ్‌కు వర్తించే ప్రత్యేక ప్రతిపత్తిని పూర్తిగా వినియోగించడం సాధ్యపడుతుందని, ఇది జరిగితేనే పెట్టుబడుల ఆకర్షణకు అభివృద్ధికి ద్వారాలు తెరుచుకుంటాయని ప్రకటించింది.
- ప్రజలు నివసించే చోట మెరుగైన వసతులు కల్పించడానికి, స్థానిక ప్రభుత్వాలకు రూ.1000 తలసరి గ్రాంటు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నది.

- మంచి ప్రమాణాల విద్య, ఆరోగ్య సేవలు అందించడం కంటే ఉత్తమమైన పేదరిక నిర్మూలనా పథకం మరొకటి వుండదు. అందుకు విద్యావ్యవస్థని, ఆరోగ్య సేవల వ్యవస్థలలో సత్వర సంస్కరణలను ప్రకటించాలని కోరింది.
- మద్యాంధ్రప్రదేశ్‌గా తయారై పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ మద్యం విధానాన్ని ఈ ఎక్సైజ్ సంవత్సరం నుండే సమూలంగా మార్చాలని బెల్టుషాపుల రద్దుపై ప్రభుత్వం తీసుకున్న చర్యను స్వాగతిస్తూనే ఇది నిజంగా అమలు జరగాలంటే ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించే కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టాలని కోరింది. అందులో ప్రస్తుతం షాపులు నిర్వహిస్తున్నవారందరికీ ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరింది.
- రైతులకు, డ్వాక్రా మహిళలకు 50, 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చెయ్యాలనే లోక్‌సత్తా పార్టీ కోరుతున్నది. రుణమాఫీలు, అనుచిత ఉచితాలు కేవలం తాత్కాలిక ఉపశమనాలు తప్ప శాశ్వత ప్రయోజనాలు కల్పించవు. వ్యవసాయాన్ని లాభసాటి చెయ్యడానికి ఈ సొమ్మును గ్రామానికి ఒక అగ్రిక్లినిక్, స్టోరేజి సౌకర్యాలు, వ్యవసాయ మార్కెట్లు ఆధునీకరణ, ఎక్కడైనా అమ్ముకునే స్వేచ్ఛను వినియోగించుకోడానికి వీలుగా రైతు కో–ఆపరేటివ్‌లు, మార్కెట్‌యార్డుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేసే చర్యలు చేపట్టాలి. అలాగే డ్వాక్రా మహిళల్ని అప్పు సంఘాల సభ్యులుగా దిగజార్చకుండా వాటికి తగిన నైపుణ్యాలు, ఇచ్చి స్వయం ఉపాధికి, స్థానిక మార్కెట్ల ఏర్పాటుకు దోహదపడేలా ప్రభుత్వ ధనాన్ని వెచ్చించాలని కోరుతున్నది.

**లోక్‌సత్తాయే ప్రత్యామ్నాయం**

తెలుగుదేశం, వైకాపాలకు నిజమైన ప్రత్యామ్నాయంగా లోక్‌సత్తా పార్టీని సంస్థాగతంగానూ ప్రజా కార్యకలాపాల ద్వారానూ బలమైన శక్తిగా తీర్చి దిద్దడానికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం జూలై మొదటివారంలో ఒక ప్రత్యేక మేధోమథన సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించింది.

ఎన్నికలలో లోక్‌సత్తా పార్టీకి ఆశించిన స్థాయిలో ఓట్లు రాకపోవడాన్ని లోతుగా సమీక్షించాలని నిర్ణయించింది. రాష్ట్రస్థాయి నియోజకవర్గస్థాయిలో పార్టీ పనితీరు, సభ్యుల కదలిక, ఎన్నికల్లో ప్రజల్ని ప్రభావితం చేస్తున్న అంశాలపై సర్వేలు నిర్వహించి లోటుపాట్లు చక్కదిద్దుకునే విధంగా నివేదికను రూపొందించడానికి **అల్లు రమేష్ రెడ్డి కన్వీనర్‌గా ఒక అధ్యయన కమిటీ**ని నియమించింది.

తమిళనాడులో ప్రభుత్వమే మద్యం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నందున దాని విధివిధానాలపై నివేదికను రూపొందించటానికి **నర్రా శ్రీధర్ కన్వీనర్‌గా ఒక కమిటీని**, తమిళనాడు మద్యం విధానం ప్రజలపై చూపుతున్న ప్రభావాన్ని పరిశీలించేందుకు **సిద్ధయ్యనాయుడు కన్వీనర్‌గా** ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీల అధ్యయనం ఆధారంగా జూలైలో రాష్ట్రంలో మద్యం పాలసీపై ప్రచార కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించాలని నిర్ణయించింది. ▲

# చందాదారులకు విజ్ఞప్తి

**లోక్‌సత్తా టైమ్స్ పత్రికకు కొత్త చందాదారులను చేర్పించాల్సిందిగా జిల్లా, నియోజకవర్గ పార్టీల వర్కింగ్‌కమిటీలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. గడువు ముగిసిన చందాదారులు తిరిగి చందాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నాం. పత్రిక నిర్వహణ భారాన్ని దృష్టిలో పెట్టుకుని అందరూ దీనికి తగిన విధంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం.**

# 2014 - ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల విశ్లేషణకు

## లోక్‌సత్తా పార్టీ అభిప్రాయ సేకరణ-1

రాష్ట్ర వర్కింగ్ కమిటీ
జిల్లా వర్కింగ్‌కమిటీ
సభ్యుల అభిప్రాయాలు

ఎన్నికల ఫలితాలపై అన్ని కోణాలలో విశ్లేషణ చేసుకుని మన భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలి. రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితి, ధనబలం, కులబలం, ప్రాంతీయ అంశాల నేపథ్యాన్ని, పార్టీ మధ్య జరిగిన రాజకీయ సంఘర్షణనీ మన ఎన్నికల వ్యవస్థ లోటుపాట్లనీ దృష్టిలో పెట్టుకుని ఈ విశ్లేషణ సాగించాలి.

1. ఎన్నికలలో మన పార్టీ తీసుకున్న రాజకీయ నినాదాలు
2. ఎన్నికల్లో మన పార్టీ మేనిఫెస్టో
3. ఎన్నికల్లో ఒంటరి పోరు - పొత్తులు
4. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కేంద్రాలు, పార్టీ నాయకత్వాలు పనిచేసిన తీరు
5. పార్టీ సభ్యుల స్పందన
6. ఆర్థిక వనరులు
7. అభ్యర్థుల ఎంపిక - ప్రచారంలో లోటుపాట్లు
8. ప్రజల స్పందన - ఓటుగా మారడానికి అవరోధాలు
9. ఇతర విషయాలు

ఈ అంశాలపై మీ అభిప్రాయాలను జూన్ 20 తేదీలోగా పంపించండి

# 2014 - ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల విశ్లేషణకు

## లోక్‌సత్తా పార్టీ అభిప్రాయ సేకరణ-2

## లోక్‌సత్తా పార్టీ నియోజకవర్గ వర్కింగ్ కమిటీ అభిప్రాయాలు

జిల్లా............................................. నియోజకవర్గం....................................................

**నియోజకవర్గ వర్కింగ్ కమిటీ సభ్యుల జాబితా - హాజరు**

| క్ర.సం. | పేరు | హాజరు |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |
| 6. | | |
| 7. | | |
| 8. | | |
| 9. | | |

**I నియోజకవర్గ వర్కింగ్ కమిటీ సభ్యుల పనితీరు**

ఎన్నికల్లో పూర్తికాలం సమయం ఇచ్చి పనిచేసిన వారి సంఖ్య :..........................................................

ఎన్నికల్లో కనీసం 10 రోజులపాటు పనిచేసిన వారి సంఖ్య :...........................................................

ఎన్నికల్లో పని చేయని వారి పేర్లు :...........................................................................

**II ఎన్నికల్లో పార్టీ సభ్యుల పనితీరు**

ఎ) ఎన్నికల సమయంలో పార్టీ సభ్యుల సమావేశం జరిగిందా...........................................................

మొత్తం సభ్యులు ఎంత మంది – హాజరైంది ఎందరు :...........................................................

బి) 5– 10 రోజుల పాటు ప్రచారంలో పాల్గొన్న పార్టీ సభ్యుల సంఖ్య :.............................................

1–4 రోజుల పాటు ప్రచారంలో పాల్గొన్న పార్టీ సభ్యుల సంఖ్య :...............................................

ఒక్కరోజు పాల్గొనని పార్టీ సభ్యుల సంఖ్య :..........................................................................

సి) పార్టీ సభ్యుల అనాసక్తికి గల కారణాలు ?

**III ఎన్నికల ప్రచారం**

ఎ) నియోజకవర్గం ఆఫీసు ఎప్పుడు ప్రారంభించారు? ..........................................................................

ఆఫీసులో ప్రచార సామాగ్రి అందుబాటులో లోటుపాట్లు వున్నాయా?........................................................

ఆఫీసు నిర్వహణకి, ఎకౌంట్లు నిర్వహణకి ఏర్పాట్లు జరిగాయా?..............................................................

బి) నియోజకవర్గంలో పార్టీ ప్రచారంలో ప్రతిరోజు సుమారుగా ఎంతమంది వలంటీర్లు పాల్గొన్నారు?........................

సుమారుగా యువత, మహిళలు, ఇతరులు ఎంత మంది వున్నారు? ..........................................................

సి) ఇంటింటి ప్రచారం నియోజకవర్గంలో ఎంత శాతం పూర్తిచేశారు? ..........................................................

కరపత్రాలు మొత్తంమీద ఎన్ని వేలు పంపిణీ చేశారు?..............................................................................

డి) ఎన్నికల్లో వినియోగించిన ప్రచార వాహనాల సంఖ్య, వివరాలు: ...........................................................

నిర్వహించిన రోడ్‌షోలు, మీటింగ్‌ల సంఖ్య.........................................................................................

ఇ) యువత, మహిళలు, మధ్యతరగతి, ఇతర వర్గాల ప్రజల్ని ప్రభావితం చెయ్యడానికి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు, ప్రత్యేక కరపత్రాలు, సమావేశాలు, ప్రకటనలు వగైరా............................................................

ఎఫ్) మీడియా, సోషల్ మీడియాలో ప్రచారానికి చేసిన ప్రయత్నాలు – పొందిన ప్రచారం – ప్రచారం తక్కువ రావడానికి మీరు భావిస్తున్న కారణాలు: ..........................................................................................

........................................................................................................................................

జి) నియోజకవర్గంలో పోలింగ్ రోజు ఏర్పాటు చేసిన యంత్రాంగం.............................................................

నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ కేంద్రాలు............. పెట్టిన పోలింగ్ ఏజంట్ల సంఖ్య : ..............................

ఎన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచార బృందాల ఏర్పాటు జరిగింది? ..........................................................

హెచ్) ఎన్నికలలో మొత్తంమీద జరిగిన ఖర్చు..........................................................................................

**IV లోక్‌సత్తా పార్టీ పట్ల ప్రజల వైఖరి**

ఎ) ప్రచార సందర్భంగా లోక్‌సత్తా పార్టీ పట్ల ఆదరణ ఎంత శాతంలో కనిపించింది.........................................

బి) పార్టీ పట్ల వ్యతిరేకత ఎంత శాతంలో కనిపించింది..........................................................................

సి) మన పార్టీకి తక్కువ ఓట్లు రావడానికి మీరు భావిస్తున్న కారణాలు ......................................................

........................................................................................................................................

డి) నియోజకవర్గం ఏ పార్టీ గెలిచింది – అందుకు మీరు భావిస్తున్న ప్రధాన కారణాలు.....................................

........................................................................................................................................

**V ఈ ఎన్నికల అనుభవాల దృష్టిలో మనం భవిష్యత్తులో ఏం చేయాలని భావిస్తున్నారు?**

1) పార్టీ నిర్మాణం గురించి.....................................................................................................

2) పార్టీ ప్రజా కార్యకలాపాల గురించి......................................................................................

3) పార్టీ ఆర్థిక వనరుల గురించి................................................................................................

4) పార్టీకి గల ఆదరణను ఓట్లుగా మార్చుకోవడానికి చేయవలసిన కార్యక్రమాల గురించి..............................

........................................................................................................................................

........................................................................................................................................

**VI ఇంకా కమిటీ సభ్యులు భావించిన సానుకూల అంశాలు లేదా లోట్లు గురించి**

# 2014 - ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల విశ్లేషణకు

## లోక్‌సత్తా పార్టీ అభిప్రాయ సేకరణ-3

## వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలు

నియోజకవర్గం పేరు................................................... జిల్లా.......................................................

ఓటరు పేరు ............................................................................ స్త్రీ / పు ☐ వయస్సు ☐

సామాజిక వర్గం : ఒసి/ఎస్సీ/ఎస్టీ/బిసి/మైనారిటీ ☐

**విద్యార్హత :** ☐

ఎ) 10 లోపు బి) ఇంటర్ / డిప్లొమా/ ఐ.టి.ఐ సి) డిగ్రీ, ఆ పైన డి) నిరక్షరాస్యులు

**వృత్తి :** ☐

ఎ) వ్యవసాయం బి) వ్యవసాయ కూలీ సి) ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగం డి) చేతివృత్తులు/స్వయం ఉపాధి
ఇ) నిరుద్యోగి ఎఫ్) గృహిణి జి) విద్యార్థి హెచ్) ఇతరములు

గ్రామం/ పట్టణం...............................ఓటరు ఫోన్ నం.......................... . ఇ-మెయిల్ : .........................

**మీరు ఇచ్చే సమాధానాలను, మీ వివరాలను రహస్యంగా ఉంచుతాం. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం వల్ల మీకు ఎలాంటి నష్టం ఉండదు. ఇది కేవలం మీ అభిప్రాయాలు తెలుసుకోవడానికి మాత్రమే ఉద్దేశించినది.**

**I ప్రస్తుత రాజకీయంపై అభిప్రాయాలు**

1) రాజకీయంలో అవినీతిపై మీ అభిప్రాయం ఏమిటి? ☐
ఎ) మంచిది కాదు బి) ఇది మామూలే సి) ఎవరు వచ్చినా ఇంతే

2) ఎన్నికల్లో గెలవడానికి ఓట్లు కొనడం, మద్యం పంచడం పై మీ అభిప్రాయం ☐
ఎ) మంచిది కాదు బి) పంచకపోతే గెలవరు సి) ఇది పెద్ద సమస్య కాదు

3) ఎన్నికల్లో ఓట్లు కోసం ఉచితాలు, రుణమాఫీలపై మీ అభిప్రాయం ☐
ఎ) మంచిది కాదు బి) గెలవాలంటే తప్పదు సి) ఇది పెద్ద సమస్య కాదు

4) పార్టీల ఆర్థిక, రాజకీయ విధానాల గురించి ఓటర్లు పట్టించుకుంటున్నారా? ☐
ఎ) పట్టించుకుంటున్నారు బి) పట్టించుకోవడం లేదు సి) తెలియదు

5) రాజకీయ పార్టీలలో వారసత్వాలు ☐
ఎ) వ్యతిరేకించాలి బి) తప్పదు సి) అంతగా పట్టించుకోనక్కర్లేదు

**II మీరు అభిమానిస్తున్న పార్టీ** ☐

1) తెలుగుదేశం 2) వైకాపా 3) టీఆర్ఎస్ 4) కాంగ్రెస్ 5) లోక్‌సత్తా 6) వామపక్షాలు 7) ఇతరులు

**III మీరు అభిమానించడానికి గల కారణాలు**

1) మీరు ఎవరిని చూసి పార్టీకి ఓటు వేస్తారు? ☐
ఎ) పార్టీ అధ్యక్షుడు బి) పోటీచేసే అభ్యర్థి సి) స్థానిక నాయకత్వం

2) మీరు ఈ పార్టీని ఆదరించడానికి కారణం ఏమిటి?

ఎ) మంచి పాలన ఇస్తారని  బి) అభివృద్ధి చేస్తారని  సి) అన్నీ ఉచితంగా ఇస్తారని

3) మీరు ఏ పథకం చూసి ఓటు వేసారు?

ఎ) రుణమాఫీ  బి) ఇంటికోఉద్యోగం- నిరుద్యోగ భృతి

సి) ఉచితంగా మంచి ఇల్లు, పిల్లల చదువు  డి) పథకాల గురించి పట్టించుకోలేదు

4) మీ దృష్టిలో ఓటర్లని ప్రభావితం చేస్తున్న ఇతర విషయాలు ఏమిటి?

ఎ) ఓటుకి డబ్బులు ఇవ్వడం- మద్యం పంచడం  బి) కులం అభ్యర్థికావడం  సి) స్థానిక నాయకులు చెప్పడం వల్ల

5) మీరు ఒక పార్టీ మంచిదో కాదో ఎలా తెలుసుకుంటారు?

ఎ) పత్రికల్లో, టీవీల్లో వచ్చే వార్తలను బట్టి  బి) ఇతరుల చెప్పే మాటలను బట్టి  సి) నాయకుడిని చూసి

## IV లోక్‌సత్తా పార్టీ గురించి

1) లోక్‌సత్తా పార్టీ ఉందని మీకు తెలుసా?

ఎ) తెలుసు  బి) తెలియదు

2) పార్టీ నాయకులు డా॥ జయప్రకాష్ నారాయణ్ పేరు తెలుసా?

ఎ) తెలుసు  బి) తెలియదు

3) మీ దగ్గర పోటీ చేసిన అభ్యర్థి పేరు మీకు తెలుసా?

ఎ) తెలుసు బి) తెలియదు

4) లోక్‌సత్తా పార్టీ ఎన్నికల గుర్తు ఏమిటి? ............................................................

5) డా॥ జయప్రకాష్ నారాయణ్ చెబుతున్న రాజకీయాలు ప్రజలకు అవసరమా?

ఎ) అవసరం  బి) అవసరం లేదు  సి) ప్రజలకు అర్థం కావడం లేదు

6) లోక్‌సత్తా పార్టీ అధికారంలోకి రావడం అవసరమా?

ఎ) అవసరం  బి) అవసరం లేదు  సి) తెలియదు

7) మీరు లోక్‌సత్తా పార్టీకి ఓటు వేసారా?

ఎ) వేశాను  బి) లేదు  సి) చెప్పను

8) ఓటు వేయకపోతే ఎందుకు వేయలేదు

ఎ) గెలవరు కాబట్టి  బి) ప్రచారం లేదు కాబట్టి  సి) ఎవరూ ఓటు అడగలేదు కాబట్టి

9) లోక్‌సత్తా పార్టీ అధికారంలోకి రావాలంటే...?

ఎ) డబ్బు, సారా పంచాలి  బి) ప్రజల్లో మార్పు రావాలి  సి) ప్రజా సమస్యల మీద అందరికి తెలిసేలా పనిచేయాలి

డి) ఇంకా సమయం పడుతుంది  ఇ) అధికారం సాధ్యం కాదు  ఎఫ్) తెలియదు

# లోక్‌సత్తా పార్టీ - ఆంధ్రప్రదేశ్

## రాష్ట్ర క్రమశిక్షణా సంఘం విధివిధానాలు

**1.** రాష్ట్ర క్రమశిక్షణా సంఘాన్ని రాష్ట్ర వర్కింగ్ కమిటీ నియమిస్తుంది. తిరిగి సంస్థాగత ఎన్నికలు జరిగి కొత్త కమిటీ ఏర్పడి కొత్త క్రమశిక్షణా సంఘాన్ని ఏర్పాటు చేసేవరకు కొనసాగుతుంది.

**2.** రాష్ట్ర క్రమశిక్షణా సంఘం జిల్లాలలో క్రమశిక్షణా సంఘాలను నియమిస్తుంది.

ఎ) జిల్లా వర్కింగ్ కమిటీలు సూచించిన 5 పేర్ల జాబితా నుండి మెరుగైన అర్హతలు గల ముగ్గురిని ఎంపిక చేసి నియమిస్తుంది.

బి) జిల్లా వర్కింగ్ కమిటీలు పేర్లు సూచించకపోతే ఆ కమిటీలను తానే నియమిస్తుంది.

ఈ కమిటీలు రాష్ట్ర క్రమశిక్షణా సంఘం పరిధిలో పనిచేస్తాయి. ఈ సభ్యుల నియామకం, ఆరోపణలు వచ్చినవారిపై విచారణ జరిపి తొలగింపుతో సహా తగుచర్యలను తీసుకునే అధికారం పూర్తిగా రాష్ట్ర క్రమశిక్షణా సంఘానికే వుంటుంది.

**3) రాష్ట్ర సంఘం పరిధి**

ఎ) రాష్ట్ర అధ్యక్షుడు మినహా రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులపై వచ్చే ఆరోపణలను, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులపై వచ్చే ఆరోపణలను స్వీకరిస్తుంది. విచారణ చేస్తుంది. తగిన చర్యలను సిఫారసు చేస్తుంది.

బి) తన పరిధిలోకి వచ్చే నాయకత్వ స్థానాలలో వున్న సభ్యులపై మీడియాలో వచ్చిన ఆరోపణలు, పార్టీ విధానాలకు విరుద్ధంగా చేసే బహిరంగ ప్రకటనలు వగైరాల మీద రాష్ట్ర సంఘం తనంతట తానుగా విచారణ చేపడుతుంది.

సి) రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చేసే సిఫారసులను రాష్ట్ర వర్కింగ్ కమిటీ, జిల్లా వర్కింగ్ కమిటీలు అమలు చెయ్యాలి.

డి) రాష్ట్ర అధ్యక్షుని పై వచ్చే ఆరోపణలు, ఫిర్యాదులను రాష్ట్ర వర్కింగ్ కమిటీకి నివేదిస్తుంది. దానిపై వర్కింగ్ కమిటీ తగిన విధంగా వ్యవహరిస్తుంది.

ఇ) జిల్లా క్రమశిక్షణా సంఘాలు లేనప్పుడు వాటి బాధ్యతలను తాత్కాలికంగా రాష్ట్ర సంఘం నిర్వహిస్తుంది.

**4) జిల్లా క్రమశిక్షణా సంఘం పరిధి**

ఎ) జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులపై వచ్చిన ఫిర్యాదులను రాష్ట్ర క్రమశిక్షణా సంఘానికి నివేదిస్తుంది. మీడియాలో వచ్చిన ఆరోపణలను పార్టీ విధానాలకు భిన్నమైన వైఖరులను మీడియాలో ప్రకటించడం వంటి అంశాలను కూడా నివేదిస్తుంది.

బి) నియోజక వర్గ వర్కింగ్ కమిటీ సభ్యులపై పార్టీ తీసుకున్న క్రమశిక్షణా చర్యలపై అప్పీలును స్వీకరించి, విచారణ జరిపి తను సిఫారసులు చేస్తుంది.

సి) జిల్లాలోని పట్టణాలు, మండలాలు, గ్రామాలలో వివిధస్థాయి ఆఫీసు బేరర్లపైనా, వర్కింగ్ కమిటీ సభ్యులపైనా ఆరోపణలను స్వీకరిస్తుంది. విచారణ చేసి సిఫారసు చేస్తుంది.

అలాగే ఈ తరహా సభ్యులపై పార్టీ కమిటీలు తీసుకున్న చర్యలపై అప్పీళ్లను స్వీకరిస్తుంది. విచారణ చేస్తుంది. తగిన సిఫారసులు చేస్తుంది.

వీటికి ఇదే తుది అప్పీలుగా వుంటుంది. ఈ సిఫారసులను జిల్లా వర్కింగ్ కమిటీలు అమలు చెయ్యాలి.

**5) క్రమశిక్షణకు అర్హమైన అంశాలు - తీసుకోదగ్గ క్రమశిక్షణా చర్యలు**

క్రమశిక్షణా చర్యలు తీసుకోడానికి అర్హమైన అంశాలను గుర్తించి వాటిని 1) సాధారణ అంశాలు 2) తీవ్రమైన అంశాలు 3) అతి తీవ్రమైన అంశాలుగా వర్గీకరించిన పట్టికను అనుబంధం-1గా జతపర్చడమైంది.

**6) క్రమశిక్షణా చర్యలు తీసుకునే విధానం**

1. జిల్లా, రాష్ట్రస్థాయి ఆఫీసు బేరర్లు వర్కింగ్ కమిటీల సభ్యులపై వచ్చే అభియోగాలను, ఆరోపణలను స్వీకరిస్తుంది.
2. పై తరగతికి చెందిన వారిపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీ వర్కింగ్ కమిటీలు తీసుకున్న క్రమశిక్షణా చర్యలపై అప్పీలును స్వీకరిస్తుంది.
3. రాష్ట్ర క్రమశిక్షణా సంఘం పరిధిలోని రాని ఫిర్యాదులను ఆయా జిల్లాల క్రమశిక్షణా సంఘాలకు, పార్టీ వర్కింగ్ కమిటీలకు తిప్పి పంపుతుంది.
4. తనకు వచ్చిన ఆరోపణ పత్రం కాపీలను (ఎ) ఆరోపణలకు గురైన వారికి (బి) అతను సభ్యునిగా వున్న జిల్లా వర్కింగ్ కమిటీకి పంపించి వివరణ కోరుతుంది.
5. ప్రాథమిక ఆధారాలు లేవని భావించినప్పుడు తగిన కారణాలతో విచారణార్హం కాదని ప్రకటిస్తూ సంబంధీకులకు తెలియజేస్తుంది.
6. ఆరోపణలు, వివరణలు పరిశీలించిన అనంతరం ప్రాథమిక సాక్ష్యాధారాలున్నాయని భావించినప్పుడు విచారణకు స్వీకరిస్తుంది.
7. విచారణకు స్వీకరించినప్పుడు 5-15 రోజుల గడువుతో సంజాయిషీ నోటీసు ఇస్తుంది. సంజాయిషీ అందిన తర్వాత విచారణ నిర్వహిస్తుంది. ఆరోపణల పత్రం, సంజాయిషీ పత్రం సంబంధిత పార్టీ వర్కింగ్ కమిటీ నివేదికల ఆధారంగా తన సిఫారసులను ప్రకటిస్తుంది.

విచారణ సందర్భంగా వారికి స్వయంగా చెప్పుకునే వీలు కల్పిస్తుంది. మొత్తం మీద సంజాయిషీ నోటీసుకు జవాబు అందిన తర్వాత 30 రోజులలోగా విచారణ పూర్తి చేస్తుంది.

అలాగే అప్పీలులో కూడా విచారణ సందర్భంగా వారికి స్వయంగా చెప్పుకునే వీలు కల్పిస్తుంది. 20 రోజులలోగా చర్యలను సిఫారసు చేస్తుంది.

దురుద్దేశ పూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేసినట్లు రుజువైతే ఆరోపణలు చేసినవారు పార్టీ సభ్యులైతే వారిపై క్రమశిక్షణా చర్యలను, సభ్యులు కాకపోతే తీసుకోవలసిన చట్టబద్ధ చర్యలను సిఫారసు చేస్తుంది.

**7) పార్టీ తీసుకునే క్రమశిక్షణా చర్యలు**

వివిధ స్థాయిలలో పార్టీ శాఖలు తమ సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం కలిగి వుంటుంది. వివిధ స్థాయిలలో పార్టీ తీసుకోదగ్గ క్రమశిక్షణా చర్యలను, పాటించాల్సిన పద్ధతులను రాష్ట్ర పార్టీ వర్కింగ్ కమిటీ రూపొందిస్తుంది. ఈ పద్ధతులు పార్టీ నిబంధనావళికి, క్రమశిక్షణా సంఘం రూపొందించిన పద్ధతులకు అనుగుణంగా వుండాలి.

తీవ్రాతి తీవ్రమైన కొన్ని ఉల్లంఘనల మీద తక్షణ క్రమశిక్షణా చర్యలు అవసరం అవుతాయి. వాటికి ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చే అవకాశం వుండదు. అలాంటి సందర్భాలలో ముందు చర్య తర్వాత విచారణ పద్ధతిని పాటించాలి.

వివిధ స్థాయిలలో పార్టీ తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై వచ్చే అప్పీళ్లను ఆయా క్రమశిక్షణా సంఘాలు విచారించి తగు సిఫారసులు చేస్తాయి. ●

# లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా సంఘం

## అనుబంధం - 1

## క్రమశిక్షణ - కొన్ని అంశాలు - చర్యలు

| తరగతి | సాధారణం | తీవ్రం | అతి తీవ్రం |
|---|---|---|---|
| వ్యక్తిగతం | • తాగి విచ్చలవిడిగా ప్రవర్తించడం<br>• జూదాలు, బెట్టింగులు<br>• పైరవీలు<br>• ఇతర అనైతిక చర్యలు | • ఆర్థిక లావాదేవీలు - ఎగవేతలు<br>• చట్టబద్ధమైన పన్నుల ఎగవేతలు దివాళాలు | • ఆర్థిక నేరాలు<br>• అవినీతి నేరాలు<br>• క్రిమినల్ కార్యకలాపాలు / శిక్షలు |
| పార్టీ పరంగా | • ఎన్నికల చట్టాల ఉల్లంఘన<br>• అధికారులపై దురుసు ప్రవర్తన<br>• తన పరిధికాని సమావేశాలలో పార్టీ నిర్ణయాలపై వ్యాఖ్యలు<br>• పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు | • వ్యక్తిగత ప్రయోజనాలకు పార్టీ పేరును వినియోగించడం<br>• అనుమతి లేని పార్టీ నిధి వసూళ్లు<br>• సోషల్ మీడియాలో పార్టీ విధానాలపై, నిర్ణయాలపై వ్యతిరేక వ్యాఖ్యలు - ప్రచారం<br>• పార్టీ నాయకుల్ని పరుషంగా దూషించడం | • పార్టీ నిర్ణయాల ఉల్లంఘన<br>• బహిరంగ ప్రకటనలు చెయ్యడం<br>• ఎన్నికల్లో వెన్నుపోట్లు - ఇతరులకు ప్రచారం<br>• పార్టీ నిధుల దుర్వినియోగం<br>• అనధికారికంగా వివిధ స్థాయిలలో గ్రూపు సమావేశాలు నిర్వహించడం |
| చర్యలు | • హెచ్చరికలు<br>• సరిదిద్దుకునే అవకాశం ఇవ్వడం<br>• ఆఫీసు బేరర్ల స్థానం నుండి తొలగింపు | • పార్టీలో అభిశంసన<br>• డబ్బు రికవరీ<br>• పార్టీ నుండి సస్పెన్షన్ | • పార్టీ నుండి సస్పెన్షన్<br>• పార్టీ నుండి బహిష్కరణ<br>• బహిరంగ ప్రకటన<br>• క్రిమినల్ చర్యలు |

# రాష్ట్ర, జిల్లా పార్టీ వర్కింగ్ కమిటీలకు మార్గదర్శకాలు

లోక్‌సత్తా పార్టీలో సభ్యులపైన, ఆఫీసుబేరర్లపైన క్రమశిక్షణా చర్యలు తీసుకునే సందర్భంలో ఈ కింది మార్గదర్శకాలను పాటించాలి.

- సాధారణంగా వచ్చే అభియోగాలపై రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అనుసరించే పద్ధతులనే పాటించాలి. అంటే ముందుగా ఆరోపణలకు గురైన వారికి నోటీసు జారీ చెయ్యడం – సంజాయిషీ ఇచ్చుకునే వీలు కల్పించడం అవసరమైనప్పుడు వారి వాదనలు వినే అవకాశాన్ని తప్పనిసరిగా కల్పించాలి.
- ఆరోపణలు వాస్తవమని తేలినప్పుడు క్రమశిక్షణ ఉల్లంఘన స్థాయిని బట్టి, సమస్యను బట్టి రాష్ట్ర క్రమశిక్షణా సంఘం రూపొందించిన చర్యలను మాత్రమే తీసుకోవాలి.
- అసాధారణ పరిస్థితులలో మాత్రమే ముందుగా చర్య తర్వాత విచారణ పద్ధతిని వినియోగించాలి (ఉదా:- ఎన్నికల్లో ప్రత్యర్థికి సహాయపడడం, పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా పోటీ చెయ్యడం- నిర్ణయాలు ధిక్కరిస్తూ పత్రికలకు, సోషల్ మీడియాకు ఎక్కడం వంటివి).

  ఇలాంటి చర్య తీసుకునే ముందు ఒక స్థాయి వర్కింగ్ కమిటీ తన పై స్థాయి వర్కింగ్ కమిటీ లేదా అధ్యక్షుని అనుమతి తీసుకుని చర్యను ప్రకటించాలి.
- రాష్ట్ర, జిల్లా క్రమశిక్షణా సంఘాలు చేసే సిఫారసులను ఆయా వర్కింగ్ కమిటీలు విధిగా అమలు చెయ్యాలి. ఒకటికి మించి సిఫారసులు చేస్తే వర్కింగ్ కమిటీలు నిర్ణయించిన దానిని అమలు చెయ్యాలి.

**1. పార్టీ సభ్యులపై క్రమశిక్షణా చర్యలు**

ఎ) ఎన్నికైన మండల పార్టీ/మున్సిపల్ పట్టణ పార్టీ వర్కింగ్ కమిటీలు తమ పరిధిలో వున్న పార్టీ సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చును.

బి) ఎన్నికలు జరగని చోట నియోజకవర్గ వర్కింగ్ కమిటీలు తమ పరిధిలోని సభ్యులపై చర్యలు తీసుకోవచ్చును.

సి) సభ్యులపై తీసుకున్న చర్యలను నియోజక వర్కింగ్ కమిటీలకు అప్పీలు చేసుకోవచ్చును. అదే తుది తీర్పు అవుతుంది.

**2. ఆఫీసు బేరర్లు, వర్కింగ్ కమిటీ సభ్యులు**

ఎ) జిల్లా, నియోజకవర్గం, అంతకు దిగువ స్థాయిలో తమ తమ పరిధిలో ఆఫీసు బేరర్లపైనా, వర్కింగ్ కమిటీ సభ్యులపైనా వచ్చిన అభియోగాలను విచారించవచ్చును. వాటిపై తుది నిర్ణయాన్ని తమ కంటే పైనున్న వర్కింగ్ కమిటీ అనుమతితోనే ప్రకటించాలి. పై కమిటీ దాని సమీక్షను చేపడితే వారి అనుమతి లభించిన తర్వాత దానికి అనుగుణంగానే ప్రకటనలు చెయ్యాలి.

బి) జిల్లాలో నియోజకవర్గాల పరిధిలో, అంతకు దిగువ స్థాయిలో ఆఫీసు బేరర్లపై తీసుకున్న చర్యలపై జిల్లా క్రమశిక్షణా సంఘానికి అప్పీలు చేసుకోవచ్చును. వారి తీర్పు తుది తీర్పు అవుతుంది.

సి) జిల్లా ఆఫీసు బేరర్లు, వర్కింగ్ కమిటీ సభ్యులపై తీసుకున్న చర్యలపై రాష్ట్ర క్రమశిక్షణా సంఘానికి అప్పీలు చేసుకోవచ్చును. అదే తుది తీర్పు అవుతుంది.

**3.** రాష్ట్ర ఆఫీసు బేరర్లు, వర్కింగ్ కమిటీ సభ్యులపై అభియోగాలను వర్కింగ్ కమిటీ చర్చించి నిర్ణయాలు చేస్తుంది. దానిపై రాష్ట్ర క్రమశిక్షణా సంఘానికి అప్పీలు చేసుకోవచ్చును. అదే తుది తీర్పు అవుతుంది.

**4.** రాష్ట్ర అధ్యక్షునిపై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర వర్కింగ్ కమిటీ జాతీయ అధ్యక్షునికి నివేదిస్తుంది. జాతీయ స్థాయి పార్టీ సిఫారసు మేరకు చర్యలు తీసుకోవాలి.

*గమనిక :- రాష్ట్ర క్రమశిక్షణా సంఘం అనుబంధం-1 లో సూచించిన పరిధిలో తీసుకోవాలి.*


కర్నూలు జిల్లాలో
మహానంది


నెల్లూరులో పులికాట్ సరస్సు

RNI.Reg. No. APTEL/2010/32219 Postal Reg. No. HD/1126/2013-15 Published on June 16th , 2014



Book-Post

PRINTED MATTER

To,

If not delivered please return to:

Lok Satta Times

8-2-674B/2/9, Plot No. 93
Happy valley, Road No. 13A
Banjara Hills, Hyderabad - 500 034

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 082, Printed at Kala Jyothi Process Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad